ప్రజాశక్తి

శనివారం 16 సెప్టెంబర్ 2023 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల

నిరసన దీక్ష అడ్డగింత

- టిడిపి చీరాల ఇన్‌ఛార్జి కొండయ్య, నేతలు అరెస్టు
- అరెస్టులు చేసినా దీక్ష ఆపబోమన్న తెలుగుదేశం నాయకులు



కొండయ్యను అరెస్టు చేస్తున్న పోలీసులు

ప్రజాశక్తి-చీరాల

టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో నిరసన దీక్ష చేస్తున్న తెలుగుదేశం పార్టీ చీరాల నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎంఎం కొండయ్యను పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ కొత్తపేటలోని పార్టీ కార్యాలయంలో టిడిపి ఆధ్వర్యంలో నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. శుక్రవారం ఈ దీక్షా శిబిరానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ హాజరయ్యారు. ఈ నేపథ్యంలో నిరసన దీక్ష ప్రారంభించిన కొద్దిక్షణాలకే రూరల్ సీఐ మల్లికార్జునరావు, టూటౌన్ సీఐ సోమశేఖర్ అక్కడకి చేరుకొని నిరసన దీక్షలు ఆపాలని టిడిపి నాయకులకు సూచించారు. దీక్షలు ఆపబోమని కొండయ్య స్పష్టం చేశారు. దీంతో పోలీసులకు, కొండయ్యకు మధ్య కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. దీంతో పోలీసులు ఒక్కసారిగా శిబిరం వద్దకు పెద్ద ఎత్తున చేరుకొని ఎంఎం కొండయ్యను, పలువురు టిడిపి నేతలను టూటౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు చేస్తున్న సమయంలో కొండయ్య తనయుడు అమర్, టిడిపి నాయకులు పోలీసుల తీరుపై మండిపడ్డారు. తమ వారిని పోలీసులు ఉద్దేశపూర్వకంగానే అరెస్టు చేసి దీక్షలను జరగకుండా చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ అనురాధ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకొని రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తోందని, ప్రజలు త్వరలోనే బుద్ధి చెప్పటం ఖాయమని చెప్పారు.

తగిన మూల్యం చెల్లించాల్సిందే: కొండయ్య

తాము శాంతియుతంగా నిరసన దీక్షను పార్టీ కార్యాలయం వద్ద చేపడుతుంటే పోలీసులు దౌర్జన్యంగా తమను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారని టిడిపి ఇన్‌ఛార్జి కొండయ్య అన్నారు. సాయంత్రం డీఎస్పీ కార్యాలయం వద్ద కొండయ్యను పోలీసులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ▶ 2లో

రాజకీయ బలాబలాల్లో

ఎంత మార్పు వచ్చేనో?

- గత ఎన్నికల్లో జనసేన వల్ల వచ్చిన నష్టం భర్తీ కానుందా?
- ఈ సారి ఒక స్థానం కేటాయింపుపై స్పష్టత
- తెలుగుదేశం, జనసేన పొత్తుపై కొత్త అంచనాల్లో పార్టీలు



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు వాడి వేడిగా మారుతున్నాయి. చంద్రబాబును అరెస్టు చేసి.. రిమాండుకు పంపాక పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. ఒక వైపు న్యాయ పోరాటం సాగిస్తోన్న తెలుగుదేశం పార్టీ నేతలు మరోవైపు రాజకీయంగా బలాన్ని పెంచుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. తెలుగుదేశం, జనసేన పార్టీలు మరింత అప్రమత్తమయ్యాయి. ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తామంటూ జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ప్రకటించారు. దీంతో రాజకీయ సమీకరణల్లో వచ్చే మార్పులపై ఊహాగానాలు మొదలయ్యాయి. బలాబలాలు ఎంత మేరకు పెరుగుతాయనే దానిపైనా అంచనాలకు వస్తున్నారు. గత ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన విడివిడిగానే పోటీ చేశాయి. అంతకుముందు జనసేన మద్దతుగా నిలిచింది. 2014, 2019 ఎన్నికల్లో ఓటింగు సరళి ఆధారంగా ఇప్పుడు ఎంత లాభం.. ఎంత నష్టమనే దానిపై చర్చ సాగుతోంది. ఈ కలయిక తెలుగుదేశం, జనసేన పార్టీలకు ఊతమిచ్చేదిగానే ఉంటుంది. 2019 లో విడిగా పోటీచేయడం వల్ల ఓట్లు చీలి పోయాయి. ప్రభుత్వ వ్యతిరేకత కూడా తోడై తెలుగుదేశం ఓడిపోయింది. జనసేన అభ్యర్థులకు పడిన ఓట్లతో చాలా చోట్ల ఓడిపోయామనే అంచనాల్లో తెలుగుదేశం అభ్యర్థులున్నారు. గెలుపు, ఓటములపై ఇప్పుడే ఓ అంచనాకు రాకపోయినా తెలుగుదేశంలో మాత్రం నష్టం భర్తీ అవుతుందని భావిస్తున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో కొన్ని నియోజకవర్గాల్లో కాపు సామాజికవర్గానికి బలమైన ఓట్లు ఉన్నాయి. గిద్దలూరులో అత్యధికంగా ఉన్నాయి. ఇక్కడ 30 వేల వరకూ ఉన్నట్లు అంచనా. దర్శి నియోజకవర్గంలో 22 వేల వరకూ ఉన్నాయి. ఒంగోలులో 25 వేల వరకూ ఉన్నాయి. పర్చూరు నియోజకవర్గంలోనూ 15వేలకు పైగానే ఉన్నాయి. అద్దంకి నియోజకవర్గంలో పది వేల మంది వరకూ ఉన్నారు. మిగతా నియోజకవర్గాల్లో 5 నుంచి 10 వేల మంది వరకూ ఉన్నాయనే అంచనాలున్నాయి. ఇప్పుడు జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు ఎక్కువశాతం ఓట్లు తెలుగుదేశం, జనసేన కూటమికే పడే అవకాశాలు లేకపోలేదు. మరో వైపు చంద్రబాబును కేసుల్లో ఇరికించడం ఒక పరిణామం. ఇక జనసేనకూ ఈ కాలం సవాలుగానే మారింది. ఎందుకంటే గత ఎన్నికల్లో వామపక్షాలు బిఎస్పీతో ▶ 2లో

సాగునీరు లేక రైతులు విలవిల..

- ప్రజా సమస్యలు పట్టించుకొనే స్థితిలో ప్రభుత్వం లేదు..
- ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు



సభలో సిపిఎం పాదయాత్ర బృందానికి అర్జీ ఇస్తున్న ప్రజలు

ప్రజాశక్తి-కనిగిరి (హనుమంతునిపాడు)

పొదిలి దాటిన తర్వాత నుండి పొలాలను చూస్తే పచ్చగా లేవని, రైతులు సాగునీరు లేక విలవిలాడుతున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేవిధంగా ఎండలు కాస్తూ.. వానలు లేకపోతే.. మరో 20 సంవత్సరాలలో ప్రకాశం జిల్లాను రాజస్థాన్‌లా చూడవలసి వస్తుందన్నారు. సిపిఎం పోరుబాట-పాదయాత్ర ఆరో రోజు హనుమంతునిపాడు మండలం, వేములపాడు వచ్చిన సందర్భంగా వేములపాడు బస్టాండ్ సెంటర్‌లో బడుగు వెంకటేశ్వర్లు అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యంత పేదరికంలో ఉన్న జిల్లాల్లో ప్రకాశం జిల్లా మొదటిగా ఉందని తెలిపారు. ప్రకాశం జిల్లా వెనుకబాటుతనానికి పాలకుల నిర్లక్ష్యమే కారణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలు పట్టించుకునే పరిస్థితిలో లేకుండా ఉందన్నారు. ఇసుక అమ్ముకోవడం, మద్యం ధరలు పెంచుకొని డబ్బులు పోగు చేసుకునే పనిలో ఉంది తప్ప వెనుకబడిన ప్రాంతాన్ని అభివద్ధి చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని తెలిపారు. కనిగిరి నియోజకవర్గంలో ప్రతి చోటా ప్రభుత్వ భూములను ఆక్రమణదారుల చెరలో ఉన్నాయన్నారు. ప్రభుత్వ భూములను పేదలకు పంపిణీ చేయాలని, లేనిపక్షంలో పేదలను సమీకరించి ఉద్యమిస్తామని తెలిపారు. పోరుబాట పాదయాత్ర ఎన్నికల కోసం కాదని, ప్రజల అభివద్ధి కోసం, జిల్లా అభివద్ధి కోసమని పేర్కొన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ నిత్యం పెరుగుతున్న ధరలతో ప్రజలు ఎలా బతకాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కనిగిరి ప్రాంతంలో నిమ్జ్ ఏర్పాటు చేస్తామని చెప్పారని, ఇంతవరకు దాని ఊసే లేదని విమర్శించారు. కనిగిరి ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి.. నిరుద్యో సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ ప్రాంతంలో పేదలు వలసలు పోతున్న పరిస్థితి ఉందని, వలసలను అరికట్టాలంటే వెలిగొండ ప్రాజెక్టును తక్షణమే పూర్తి చేసి నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాదయాత్ర ముగింపుగా ఈ నెల 23న ప్రకాశం జిల్లా కలెక్టరేట్ వద్ద మహా ధర్నా నిర్వహిస్తామని తెలియజేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి. కొండారెడ్డి మాట్లాడుతూ పాదయాత్ర బందం దృష్టికి ప్రధానంగా మంచినీటి సమస్య, సాగునీటి సమస్య వచ్చాయన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తయి ఈ ప్రాంత పంటలు సస్యశ్యామలంగా పండుతాయనే ఆశతో రైతులున్నారని, కానీ వెలిగొండ నీళ్లు చూస్తామా.. లేదా.? అన్న ఆందోళనలో ఉన్నారని తెలిపారు. పాదయాత్రలో వచ్చిన సమస్యల పరిష్కారానికి రాబోయే రోజుల్లో ఉద్యమిస్తామని ▶ 2లో



మాట్లాడుతున్న దామచర్ల జనార్ధన్

బాలినేనీ.. మాయమాటలు మానుకో..

- టిడిపి హయాంలోనే ఒంగోలు అభివృద్ధి
- దామచర్ల జనార్ధన్‌రావు

మెయిన్ 5లో ▶

పోక్సో కేసులో

నిందితుడికి పదేళ్ల జైలు

ప్రజాశక్తి-చీరాల

బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి పదేళ్ల, కఠిన కారాగార శిక్ష, రూ.ఐదు వేల జరిమానాను కోర్టు విధించినట్లు రెండో పట్టణ సీఐ సోమశేఖర్ తెలిపారు. కేసు వివరాలను శుక్రవారం ఆయన వెల్లడించారు. పట్టణంలోని ఉజిలీపేటలో నివాసముంటున్న పదోతరగతి బాలికపై గత సంవత్సరం నవంబర్ 22న మధ్నాహ్నం పేరాలకు చెందిన గొర్రెముచ్చు చంద్రబాబు కన్నేశాడు. బాలిక తల్లిదండ్రులు గొడవపడుతున్నారని చెప్పి నమ్మించి.. బాలికను స్థానిక ఎన్టీఆర్ నగర్‌లోని ఓ ఇంటిలోకి తీసుకెళ్లి అత్యాచారం చేసి.. పరారయ్యాడు. రెండో పట్టణ స్టేషన్లో పోలీసులు పలు సెక్షన్లతో పాటు పోక్సో కేసుగా నమోదు చేసి.. దర్యాప్తు చేశారు. నిందితుడిని అరెస్టు చేసి.. కోర్టులో హాజరుపరిచారు. కేసు దర్యాప్తు వేగవంతంగా చేసి.. ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలం, భౌతిక సాక్ష్యాధారాలు, నిపుణుల నివేదికను ఒంగోలు పోక్సో కోర్టుకు సమర్పించారు. పీపీ వై వెంకటేశ్వరరావు వాదోపవాదనలు వినిపించారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన న్యాయమూర్తి ఎంఏ.సోమశేఖర్ నేరస్తుడైన గొర్రెముచ్చు చంద్రబాబు అలియాస్ కోటేశ్వరరావుకు పదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.5 వేలు జరిమానాగా విధించినట్లు సీఐ చెప్పారు. కేసు విచారణలో కషి చేసిన డీఎస్పీ ప్రసాదరావు, సీఐ జి సోమశేఖర్, ఉమెన్ ఎస్సై చంద్రావతి, ఏఎస్సై దశరథరామారావు, కోర్టు మానిటరింగ్ సిబ్బంది శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, పీపీ వై వెంకటేశ్వరరావును జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ప్రత్యేకంగా అభినందించారు.

ముప్పవరంలో టిడిపి నేతల అరెస్టు

పంగులూరు: చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా కొవ్వొత్తులతో ప్రదర్శన చేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను శుక్రవారం రాత్రి ముప్పవరం గ్రామంలో పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం రాత్రి సుమారు 200 మంది కార్యకర్తలు కొవ్వొత్తుల ప్రదర్శనలో పాల్గొన్నారు. ప్రదర్శన గ్రామంలోని ప్రధాన రహదారి నుండి దళిత కాలనీకి వెళ్లే సమయంలో అద్దంకి రూరల్ సీఐ ఉమేష్, ఎస్ఐ తిరుపతిరావు ఆధ్వర్యంలో పోలీసులు టిడిపి కార్యకర్తలను అడ్డుకున్నారు. ప్రదర్శన చేయటానికి వీలు లేదంటూ కార్యకర్తలను నిలువరించే ప్రయత్నం చేశారు. ఈ ప్రయత్నంలో అటు పోలీసులకు, టిడిపి కార్యకర్తలకు కొంత వాగ్వాదం జరిగింది. మండల నాయకులైన పార్టీ మండల మాజీ అధ్యక్షులు కుక్కపల్లి ఏడుకొండలు, గొట్టిపాటి ఖాజాస్వామితో పాటు మరి కొంతమందిని పోలీసులు అరెస్టు చేసి.. స్టేషన్‌కు జీబులో తీసుకెళుతుండగా.. మహిళా కార్యకర్తలు పోలీసు జీబుకు అడ్డంగా రోడ్డుపై 20 నిమిషాల పాటు పడుకున్నారు. మహిళా పోలీసులు వారిని పక్కకు నెట్టేశారు. అరెస్ట్ అయిన కార్యకర్తలను రేణింగవరం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

రాజకీయ బలాబలాల్లో ఎంత మార్పు వచ్చేనో.?

(మొదటిపేజీ తరువాయి)

కలిసి పోటీ చేశాయి. ఓట్లు చీలడం తెలుగుదేశం అభ్యర్థులకు నష్టం తెచ్చిందనే చర్చ ఉంది. ఒంగోలులో జనసేన అభ్యర్థి 10 వేల ఓట్లు చీల్చారు. అంతకుముందు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పడ్డాయనే అంచనా ఉంది. ఇలా అన్ని చోట్లా సమీకరణల్లో మార్పులు కనిపించనున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. చాలా కాలంగా జనసేనతో పొత్తు ఉంటేనే లాభం అనుకుంటోన్న తెలుగుదేశం నేతల్లో మాత్రం పైకి కనిపించకపోయినా ఎన్నికల్లో మేలు చేస్తుందనే గట్టి ధీమాతో ఉన్నారు. బలం చేకూరిందని భావిస్తున్నారు. వైసిపిలో మాత్రం పైకి చెప్పకపోయినా ఓట్లు చీలిపోతాయనే భయం ఉంది. రెండు పార్టీలు కలిస్తే ఓట్లు పోతాయనే అంచనాలు ఆ పార్టీ సర్వే నివేదికల్లో ఉంది. వారి పొత్తు వల్ల మనకు నష్టమని వైసిపి నేతల్లోనూ చర్చ ఉంది. ఇక ఎన్నికల్లో సీట్ల పంపకాలు తప్పదు. జిల్లాలో ఒక స్థానం తెలుగుదేశం పార్టీ జనసేనకు కేటాయించాల్సి ఉంది. గెలుపు బాధ్యత కూడా తెలుగుదేశం పార్టీదేనంటున్నారు. ఏ స్థానం కేటాయిస్తారనేదీ త్వరలోనే తేలనుంది. ఈ విషయంలో తెలుగుదేశం నేతల్లోనూ కొద్దికాలంగా చర్చ ఉంది. జిల్లాలో జనసేనకు ఒక స్థానం ఇవ్వాల్సి ఉంటుందనే అవగాహనతోనే ఉన్నారు. ఇప్పుడు అనివార్యమైంది. ఏదేమైనా రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. నేతల మధ్య మాటల యుద్ధం పెరిగింది. ఆరోపణలు, ప్రత్యారోపణలు పెరిగాయి. తెలుగుదేశం శ్రేణులు చంద్రబాబు కోసం వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తున్నాయి.

సాగునీరు లేక రైతులు విలవిల..

(మొదటిపేజీ తరువాయి)

చెప్పారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ గతంలో ప్రకాశం జిల్లాను వెనుకబడి జిల్లాగా గుర్తించాలని సిపిఎంగా ఆందోళన చేస్తే.. వారం రోజులు జైల్లో వేశారని గుర్తుచేశారు. తరువాత జడ్పీ సమావేశాల్లో అదే అంశంపై తీర్మానం చేశారని తెలిపారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాగా గుర్తించడంలో వైఫల్యం చెందిందన్నారు. ప్రకాశం జిల్లా కరువు జిల్లాగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి నిధులు కేటాయించి.. అభివద్ధికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కనిగిరి నియోజకవర్గంలో అత్యధికంగా పేదలు ఉన్నారని, వీరు సెంటు భూమి కూడా లేకుండా ఉన్నారని తెలిపారు. కనిగిరి ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భూములను వీరికి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పి.కల్పన, వెల్లంపల్లి ఆంజనేయులు, వి బాలకోటయ్య, డి రఘురాం, కె.రమాదేవి, డీకేఎం రఫీ, సిహెచ్ వినోద్, కే మాల్యాద్రి, ఊసా వెంకటేశ్వర్లు, ఎం రమేష్, సర్పంచి తిరుపతయ్య పాల్గొన్నారు.

నిరసన దీక్ష అడ్డగింత

(మొదటిపేజీ తరువాయి)

అక్కడ మీడియాతో కొండయ్య మాట్లాడారు. ప్రభుత్వం త్వరలోనే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. తమను, తమ కార్యకర్తలను అరెస్టు చేసిన పోలీసులు వన్ టౌన్, టూ టౌన్, పలు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పి సాయంత్రం బయటికి పంపించారన్నారు. ఎవరి ప్రయోజనం కోసం పోలీసులు తమను దౌర్జన్యంగా స్టేషన్‌కి ఈడ్చుకెళ్లారో చెప్పాలన్నారు. అరెస్టులు చేసినప్పటికీ దీక్షలు ఆపే ప్రసక్తే లేదని, నిరసన దీక్షలు శాంతియుతంగా చేపడతామని స్పష్టం చేశారు.

CHANGE OF NAME

I, **GONUGUNTA NAGA PRASANNA LAKSHMI**, (Old Name) W/o. MADHUSUDHANA RAO, Resident of 6-142/A, Sreenagar Colony, 1st Line, Kurnool Road, Ongole, Prakasam District, A.P. I have changed my name from **GONUGUNTA NAGA PRASANNA LAKSHMI** to **GONUGUNTA PRASANNA LAKSHMI (New Name)**, W/o. **GONUGUNTA MADHUSUDHANA RAO**, Hence forth I will be known as **GONUGUNTA PRASANNA LAKSHMI** will be applicable for all purposes

---

CHANGE OF NAME

I, **MILKURI SANDHYA** (Old Name) W/o **RANGULA SRINIVASA RAO** R/o Flot-204, 3rd Floor, **Lakshmi Residency,** Samatha Nagar, Ongole, Prakasam District, Andhra Pradesh, -523002, have changed my surname to **RANGULA SANDHYA** (New Name) W/o **RANGULA SRINIVASA RAO** Hence forth I will be known as **RANGULA SANDHYA** Will be applicable for all purposes.

CHANGE OF NAME

I, **VUDATHA SURENDRANADH** (OLD NAME) S/o **VENKAIAH** R/o D.No.4-5-2/A, RTC Colony, 60 feet Road,Ongole, Prakasam District, Andhra Pradesh, Pin: 523001, have changed my name to **VUDATHA SURENDRANATH** (New Name) S/o **VENKAIAH** Hence forth I will be known as **VUDATHA SURENDRANATH** Will be applicable for all purposes.

CHANGE OF NAME

I, **SAMANTAPUDI VEERA BRAHMAM**, (Old Name) S/o **Venkateswarlu**, resident of D.No : 7-830, Journalist Colony 2nd line, Ongole, Prakasam District, Andha Pradesh - 523002 I have changed my name from **SAMANTAPUDI VEERA BRAHMAM** to **SAMANTHAPUDI VEERA BRAHMAM (New name)** S/o **VENKATESWARLU,** Hence forth i will be known as **SAMANTHAPUDI VEERA BRAHMAM** will be applicable for all purpose

---

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం:69/2022

ఉడుముల రమణారెడ్డి ... వాది
వర్సెస్
పొందుగుల ఆంజనేయరెడ్డి ...... ప్రతివాది

టు,
పొందుగుల ఆంజనేయరెడ్డి,
తండ్రి: చిన్న వెంకటరెడ్డి, 38 సం॥లు,
హిందూ, వ్యవసాయం, జమ్మనపల్లి గ్రామం,
మార్కాపురం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాని, వాది మీ పైన సూట్ ప్రోనోట్ బాకీని రాబట్టు కొరకు వేశారు. ఈ దావా నందు ప్రతివాది అయిన మీకు ఎన్ని పర్యాయములు దావా సమనులు పంపిననూ అందుట లేని కారణంగా శ్రీకోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా దావా సమనులు జారీ చేయమని ఆర్డర్ వేసి యున్నారు. కావున మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల వాయిదా తేదీన అనగా 20-09-2023వ తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా గానీ లేక మీ వకీలు ద్వారా గానీ మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్ష మందు విచారించి తీర్మానించబడునని ఖండిత ముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా : 20-09-2023

పి.సత్యనారాయణ
న్యాయవాది, మార్కాపురం
సెల్: 9441681922.

ప్రకటన
మహారాజశ్రీ ఒంగోలు ఫ్యామిలీ జడ్జి, కం ఎనిమిదవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
IA :1727/22,
IA :1728/22,
IA:1729/22,
ఇన్ OS :44/22

కుంచాల ప్రసాద్ వగైరా .... పిటీషనర్లు /వాదులు
వర్సెస్
సింగారెడ్డి సుధాకర్ రెడ్డి వగైరా
...రెస్పాండెంట్లు/ ప్రతివాదులు

To
R1) సింగారెడ్డి సుధాకర్ రెడ్డి(డైడ్)
R2) చలువాది వెంకట సుబ్రహ్మణ్యం
తండ్రి వెంకట సుబ్బారావు
లాయర్‌పేట, ఒంగోలు
R3) సింగారెడ్డి సుజాత భర్త సుధాకర్ రెడ్డి
R4) సింగారెడ్డి సందీప్ రెడ్డి తండ్రి సుధాకర్ రెడ్డి
R5) సింగారెడ్డి రాధా సంజన తండ్రి సుధాకర్ రెడ్డి
R6) సింగారెడ్డి రామ లక్ష్మమ్మ భర్త వెంకటరెడ్డి
పై అర్3 నుండి ఆర్6 ల నివాసం పండరీపురం ఫస్ట్ లైన్ నియర్ చైతన్య హాస్పిటల్ ఒంగోలు

పై దావాలోని వాదులు ఒకటవ ప్రతివాదైన సింగారెడ్డి సుధాకర్ రెడ్డి చనిపోయి నందున అర్3 టు అర్ 6 వారసులుగా చేర్పించమని పై తెలిపిన మూడు పిటిషన్లు దాఖలు చేసి ఉన్నారు సదరు పిటిషన్లపై తేదీ 22.09.2023కి వాయిదా అయియున్నది కావున సదరు వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేనిచో మీ పరోక్షముందు తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

ఒంగోలు
తేది :15-09-2023 ఇట్లు

గుడ్లదోన చంద్రశేఖర్
న్యాయవాది, ఒంగోలు

మహారాజశ్రీ ఒంగోలు ఫ్యామిలీ కమ్ 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో, ఒంగోలు
IA No :1189/2023
ఓ.యస్.నెం. 101/2009

బోడపాటి హరిబాబు మరియు ఒకరు .... పిటిషనర్స్
మరియు
నూర్ ఖాన్(డైడ్) మరియు ఇతరులు ..రెస్పాండెంట్స్

To
ఆర్8) పఠాన్ జహీరబి , భర్త అల్లాఉద్దీన్, ముస్లిం, వయస్సు 47 సం.లు,
ఆర్9) షేక్ మొహబుబ్ సాహెబ్ తండ్రి ఖాసింసాహెబ్, ముస్లిం, వయస్సు 64 సం.లు,
ఆర్10) షేక్ మస్తాన్, తండ్రి ఖాసింసాహెబ్ ముస్లిం, వయస్సు 62 సం.లు,
ఆర్11) షేక్ రహంబి, భర్త మొహమ్మద్ సాహెబ్ ముస్లిం, వయస్సు 64 సం.లు, అందరి నివాసము ఇస్లాంపేట, ఒంగోలు, ప్రకాశం జిల్లా,
ఆర్12) మాదాసు వెంకటసుబ్బారావు తండ్రి రంగయ్య, హిందూ, వయస్సు 64 సం.లు,
అర్13) ఆకుల ప్రసాదు, తండ్రి ఆదిశేషు హిందూ, వ్యాపారము, వయస్సు 49 సం.లు,
అర్14) ఆకుల వెంకటేశ్వర్లు, తండ్రి ఆదిశేషు హిందూ వ్యాపారము, వయస్సు 54 సం.లు, అందరి నివాసము పేర్నమిట్ట గ్రామము, సంతనూతలపాడు మండలం, ప్రకాశం జిల్లా..
ఆర్46) షేక్ సబ్దార్, తండ్రి లేటు ఖాదర్ మొహిద్దీన్ ముస్లిం, వయస్సు 55 సం.లు,
ఆర్47) షేక్ ఆసిఫ్ తండ్రి లేటు ఖాదర్ మొహిద్దీన్ ముస్లిం. వయస్సు 49 సం
ఆర్48) షేక్ గౌహర్, తండ్రి లేటు అహమ్మదుల్లాఖాన్ ముస్లిం, వయస్సు 49 సం.లు,
ఆర్49) షేక్ ఇస్రాద్, భర్త షేక్ ఖాలీమ్, ముస్లిం. వయస్సు 51 సం.లు, అందరి నివాసము యస్.కె. ఖాదర్స్ బిల్డింగ్, ఇస్లాంపేట-1, ఒంగోలు, ప్రకాశం జిల్లా..

పై నెంబరు పిటిషన్ లో కోర్టువారు మీకు నోటీసులు పంపగా మీరు తీసుకొనక కాల యాపన చేయుచున్నారు, కావున కోర్టువారు మీకు నోటీసు నిమిత్తము తేది. 25-9-2023కు వాయిదా వేసివున్నారు. ఆ రోజు ఉదయం గం.10-30ని.లకు పై తెలిపిన కోర్టులో మీరు స్వయంగా గాని, మీ ఏజెంటు ద్వారా గాని హాజరై సంజాయిషీ తెలుపు కొనవలెను, లేనిచో కోర్టువారు కేసును మీ పరోక్షమున తీర్మానించబడును.

ఇట్లు
మేకల రామమూర్తి
అడ్వకేటు, ఒంగోలు
సెల్. నెం : **9866911718**

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO 74/2022

కరేటి వెంకట రమణారెడ్డి చనిపోతే ఆయన వారసులు కరేటి లింగమ్మ మరియు ఇద్దరు..వాదులు
యెదరి
మంచికంటి వెంకటరంగ సుబ్బరాయుడు ..ప్రతివాది

To,
ప్రతివాది చిరునామా
మంచికంటి వెంకటరంగ సుబ్బరాయుడు
తండ్రి శ్రీనివాసరావు, బేస్తవారిపేట గ్రామం,
బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు సమను నిమిత్తము 21-09-2023 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 21-09-2023 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 21-09-2023 ఇట్లు

కాకునూరి హిమశేఖరరెడ్డి,
వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO 98/2022

కరేటి వెంకట రమణారెడ్డి చనిపోతే ఆయన వారసులు కరేటి లింగమ్మ మరియు ఇద్దరు..వాదులు
యెదరి
మంచికంటి వెంకటరంగ సుబ్బరాయుడు ..ప్రతివాది

To,
ప్రతివాది చిరునామా
మంచికంటి వెంకటరంగ సుబ్బరాయుడు
తండ్రి శ్రీనివాసరావు, బేస్తవారిపేట గ్రామం,
బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు సమను నిమిత్తము 27-09-2023 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 27-09-2023 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 27-09-2023 ఇట్లు

కాకునూరి హిమశేఖరరెడ్డి,
వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO 88/2022

బొజ్జా సుజాత ..వాది
యెదరి
మంచికంటి వెంకటరంగ సుబ్బరాయుడు ..ప్రతివాది

To,
ప్రతివాది చిరునామా
మంచికంటి వెంకటరంగ సుబ్బరాయుడు
తండ్రి శ్రీనివాసరావు, బేస్తవారిపేట గ్రామం,
బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు సమను నిమిత్తము 27-09-2023 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 27-09-2023 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 27-09-2023 ఇట్లు

కాకునూరి హిమశేఖరరెడ్డి,
వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO 110/2022

దుగ్గినబోయిన క్రిష్ణవేణి ..వాది
యెదరి
మంచికంటి వెంకటరంగ సుబ్బరాయుడు ..ప్రతివాది

To,
ప్రతివాది చిరునామా
మంచికంటి వెంకటరంగ సుబ్బరాయుడు
తండ్రి శ్రీనివాసరావు, బేస్తవారిపేట గ్రామం,
బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు సమను నిమిత్తము 21-09-2023 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 21-09-2023 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 21-09-2023 ఇట్లు

కాకునూరి హిమశేఖరరెడ్డి,
వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO 1/2023

కరేటి నారాయణరెడ్డి .. వాది
యెదరి
మంచికంటి వెంకటరంగ సుబ్బరాయుడు ..ప్రతివాది

To,
ప్రతివాది చిరునామా
మంచికంటి వెంకటరంగ సుబ్బరాయుడు
తండ్రి శ్రీనివాసరావు, బేస్తవారిపేట గ్రామం,
బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు సమను నిమిత్తము 22-09-2023 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 22-09-2023 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 22-09-2023 ఇట్లు

కాకునూరి హిమశేఖరరెడ్డి,
వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

ప్రజాశక్తి
శనివారం 16 సెప్టెంబర్ 2023

వివాదాస్పదంగా మారిన భూమి

- శ్మశానవాటిక స్థలమంటున్న హరిజనులు
- తమదేనంటున్న రైతులు

ప్రజాశక్తి-మార్కాపురం

మొన్నటి వరకు భూములకు విలువ లేదు. ఇప్పుడు ఎందుకూ పనికి రాని భూమికి సైతం విలువ పెరిగింది. అందులోనూ పట్టణ ప్రాంతాల్లో దాని విలువ ఆకాశాన్ని తాకుతోంది. మార్కాపురం పట్టణంలోని నాగులవరం రోడ్డులో సర్వే నెంబరు 236లోని భూమి గతంలో ఎందుకూ పనికిరాదు. ఇప్పుడు ఆ ప్రాంతంలో జగనన్న కాలనీ, టిడ్కో ఇళ్ల నిర్మాణం జరిగింది. పట్టణం కూడా అక్కడి వరకూ పెరిగింది. ఇప్పుడు ఆ ప్రాంతం ఖరీదైనదిగా మారిపోతోంది.

సర్వే నెంబరు 236లో 49.90 ఎకరాల భూమి ఉంది. ఆర్ఎస్ఆర్‌లో 1932లో ఇది చుక్కల భూమిగా ఉంది. ఆ భూమిలో అప్పటికే సాగులో ఉంది. కొందరు రైతులు పంటలు సాగుచేసి జీవనం పొందారు. ఇదే భూమిని 2ఎ, 2బి, 2సి నుంచి 2ఎల్ వరకు సాగుబడిలో ఉన్న రైతులకు ఆర్‌హెచ్ (రీ సెటిల్‌మెంట్) గా 1932లో ప్రభుత్వం మార్చింది. ఈ భూమికి సంబంధించి టెన్‌వన్‌లో ఇంప్లిమెంట్ జరిగింది. 1ఎలో మాన్యువల్ అడంగల్ రికార్డుల్లో రైతులు పట్టాలు పొందారు. 1935 నుంచి 2005 వరకు సర్వే నెంబరు 236లోని భూమికి రిజిస్ట్రేషన్ కూడా జరిగింది.

ఆ క్రమంలోనే పేదలకు ప్రభుత్వం నివేశన స్థలాలతో పాటు ఇంటిని నిర్మించాలని తలపెట్టింది. పట్టణ సమీపంలోని సర్వే నెంబరు 236లోని భూమి అనుకూలమని ఎంపిక చేసింది. సర్వే నెంబర్లు 236/2జి, 236/ఇ, 236/సి, 236/డిలో మొత్తం 18 ఎకరాలను పలువురు రైతుల వద్ద నుంచి ప్రభుత్వం కొనుగోలు చేసింది. ప్రస్తుతం అక్కడ జగనన్న కాలనీతో పాటు టిడ్కో గృహాల నిర్మాణం జరుగుతోంది. వేలాది మందికి నివాస ప్రాంతంగా సర్వే నెంబరు 236లోని భూమి మారనుంది. ఇదే ప్రాంతంలో అదే సర్వే నెంబరులో కొచ్చర్లకోట కాలువ ఏర్పడింది. కాలువ నిర్మాణం కోసం కూడా 1976లో ప్రభుత్వం కొంత భూమిని రైతుల నుంచి కొనుగోలు చేసి పరిహారంగా చెల్లించింది. సర్వే నెంబర్లు 236/2ఎల్, 236/2కెలో, 236/3ఎలో హరిజనుల శ్మశానం కోసం 3 ఎకరాలు కేటాయించాలని 2015లో సాధారణ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం తీర్మానించింది. ఆ మూడు ఎకరాల భూమి హరిజనుల శ్మశాన వాటిక కోసం కేటాయించాలనేది తీర్మానాలకే పరిమితమైంది. రెవెన్యూ శాఖకు పంపలేదు. ఆ



236 సర్వే నెంబరులో భూమి ఇదే

భూమిని కొనుగోలు చేయనూ లేదు. నేటికీ ఆ ప్రాంతంలో ఎకరం విస్తీర్ణంలో పట్టణంలోని హరిజనులు శ్మశాన వాటికగా వినియోగించుకుంటున్నారు. ఆ భూమికి సంబంధించిన రైతులకు నేటికీ పరిహారం చెందలేదు. ఇదిలా ఉండగా ఆ ప్రాంతంలోని 12 ఎకరాల భూమి హరిజనుల శ్మశాన వాటిక అంటూ ఆ సామాజిక వర్గం ఆందోళన చేపట్టింది. ఆ భూమికి సంబంధించి హక్కులు కలిగిన వారు మాత్రం ఆ భూమి మాదంటే మాదంటున్నారు. ఈ భూమికి సంబంధించి రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. రికార్డులు పరిశీలించిన తరువాత ఆ భూమి రైతులదేనని మార్కాపురం తహశీల్దారు ఎస్.శ్రీనివాసరెడ్డి ఇటీవలే ధృవీకరించారు.

కొనుగోలు చేస్తేనే పరిష్కారం....

మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాగులవరం రోడ్డులో ప్రస్తుతం శ్మశాన వాటిక కోసం హరిజనులు వినియోగించుకున్నట్లు స్థలం సరిపోదనేది వాదన. ప్రస్తుతం ఉన్న శ్మశాన వాటిక సమీపాన గల సర్వే నెంబరు 236లోని కొంత భాగాన్ని రెవెన్యూ శాఖ కొనుగోలు చేసి కేటాయిస్తే సమస్యకు పరిష్కారం లభిస్తుంది. జగనన్న కాలనీ, టిడ్కో గృహాల సముదాయానికి ప్రభుత్వం కొనుగోలు చేయడంతో అక్కడ వందలాది మంది పేదలకు నివాస ప్రాంతంగా మారింది. రెవెన్యూ శాఖ ఆ విధంగా చర్యలు తీసుకుంటే ప్రస్తుతం నడుస్తున్న వివాదానికి తెరపడుతుంది.

మహిళను కాపాడిన పోలీసులు

ప్రజాశక్తి బాపట్ల రూరల్

ఆత్మహత్యకు యత్నించిన మహిళలను బాపట్ల సూర్యలంక అవుట్ పోస్ట్ పోలీస్ సిబ్బంది, గజ ఈతగాళు కాపాడారు. అందిన వివరాల ప్రకారం.. కర్నూలు జిల్లాకు చెందిన ఓ మహిళ ఒంటరిగా సూర్యలంక సముద్రతీరంలో నడుచుకుంటూ యాత్రికుల సంచారంలేని ప్రదేశం వైపు వెళ్తుంది. ఈ విషయాన్ని అవుట్ పోస్ట్‌లో విధులలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ ఎం.పోతురాజు గమనించాడు. ఆమె ప్రవర్తన అనుమానాస్పదంగా ఉండడంతో తోటి సిబ్బందిని, గజ ఈతగాళ్ళను అప్రమత్తం చేశాడు. ఈ క్రమంలో ఆమె సముద్రంలోకి వెళ్తుండంలో హుటాహుటిన అక్కడకు చేరుకొని రక్షించారు. పోలీస్ సిబ్బంది ఆమె వివరాలు అడుగగా తన పేరు కె.పావని, స్వగ్రామము కర్నూలు జిల్లా, సి.బెళగల్ మండలం, కొత్తకోట గ్రామమని, పనుల నిమిత్తం హైదరాబాద్ వచ్చి ఉంటున్నట్లు తెలిపింది. కుటుంబ సమస్యలతో మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకోవాలనే ఉద్దేశంతో ఇంటి నుంచి పారిపోయి వచ్చినట్లు తెలిపారు. అనంతరం ఆమెకు కౌన్సిలింగ్ నిర్వహించి, భర్త నరసింహులకు సమాచారం అందించారు. దీంతో నరసింహులు ఘటనా స్థలానికి చేరుకొని తన భార్యను తీసుకెళ్లాడు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి-కనిగిరి



మృతిచెందిన ముస్కర్

ట్రాక్టర్, బైకు ఢీకొన్న ఘటనలో ఓయువకుడు మృతి చెందాడు. మరో యువతికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని గార్లపేట రోడ్డులో శుక్రవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. కనిగిరి ఎన్‌జిఒ కాలనీకి చెందిన ముష్కర్(25), లావణ్య మోటార్ బైకుపై వెళ్తున్నారు. బైకు అదుపు తప్పి ట్రాక్టర్‌ను ఢీకొంది. దీంతో ముష్కర్ అక్కడికక్కడే మృతి చెందాడు. లావణ్యకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రురాలిని కనిగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్య చికిత్స కోసం ఒంగోలు తరలించారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వీధిలైట్లకు మరమ్మతులు

ప్రజాశక్తి- రాచర్ల

మండల పరిధిలోని ఫారం గ్రామంలో గత కొన్ని నెలలుగా వీధి లైట్లు వెలగడం లేదు. దీంతో ప్రజలు అంధకారంలో మగ్గుతున్నారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో గ్రామంలో శనివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా వీధిలైట్ల సమస్య గురించి ప్రజలు నిలదీస్తారని, అందుకు ఎమ్మెల్యే మందలిస్తారమోనని బయపడిన అధికారులు హుటాహుటిన శుక్రవారం వీధిలైట్లకు మరమ్మతులు చేపట్టారు.

194 మందికి వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-పెద్దారవీడు

మండల పరిధిలోని బద్వీడు స్కూల్‌లో ఐటిడిఎ మరియు వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ వారి ఆధ్వర్యంలో పెద్దారవీడు పిహెచ్‌సి డాక్టర్ జి.రవి అధ్యక్షతన శుక్రవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరాన్ని గ్రామ సర్పంచి కంచెర్ల చెన్నమ్మ ప్రారంభించారు. వైద్య శిబిరంలో ఒంగోలు అనీష్ కిడ్నీ సెంటర్, ఎంపిఎం ఆర్థోపెడిక్ హాస్పిటల్ వైద్యుడు డాక్టర్ వీరయ్యచౌదరి, డాక్టర్ కె.రామ్మోహనరావు ఆధ్వర్యంలో 194 మందిని పరీక్షంచి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ డివిజనల్ టీం లీడర్ కె.దీనా హెప్సిబా, ఆరోగ్య మిత్రలు మందగిరి చంద్రశేఖర్, ఎం.సాంబయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.శ్రీనవాసులు, ఎంఎల్‌హెచ్‌పి స్మైల్ పెరిన్, ఎఎన్ఎం, ఆశా వర్కరు ఆదినారాయణమ్మ పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

వినాయక చవితి పండుగ సందర్భంగా మండపాల ఏర్పాటు కోసం ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ జి. కోటయ్య తెలిపారు. గణేష్ విగ్రహాలు, మండపాలు ఏర్పాటు కోసం ఐదు లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులతో కమిటీగా ఏర్పడి వారి వివరాలు పోలీస్ స్టేషన్‌లోఅందజేయాలన్నారు. ప్రభుత్వ లేదా ప్రయివేట్ స్థలాలలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనుకుంటే సంబంధిత స్థల యజమాని లేదా సంబంధిత విభాగపు అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. పోలీస్ అనుమతి లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేరాదన్నారు. ఫైర్, విద్యుత్ శాఖల అనుమతి కూడా తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. విగ్రహాల ఊరేగింపు సమయంలో పోలీస్ అనుమతి లేకుండా వేషధారణలు, ఎక్కువ శబ్దము వచ్చే వాయిద్యాలు, డిజేకి అనుమతి లేదన్నారు.

పెద్దదోర్నాల : వినాయక చవితి పండుగ సందర్భంగా మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి అని ఎస్ఐ అంకమరావు తెలిపారు. విగ్రహాలు, మండపాలు ఏర్పాటు చేసుకొనే వారు అని రకాల అనుమతులు తీసుకోవాలన్నారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే వారి చర్యలు తప్పవని ఆయన తెలిపారు.

గ్రంథాలయం ప్రారంభం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం



గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంఇఒ

పేదరిక నిర్మూలనకు వజ్రాయుధం పుస్తకమని ఎంఇఒ ఆంజనేయులు అన్నారు. మండల పరిధిలోని గురిజేపల్లి ప్రాధమిక పాఠశాలలో గ్రామీణ గ్రంథాలయాన్ని శుక్ర వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఇఒయ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు చదవడం అలవాటుగా చేయాలన్నారు. గ్రంథాల యం ఉపయోగించుకోవాలన్నారు. పేదరికంపై యుద్ధానికి చదువే వజ్రాయుధమని తెలిపారు. లీడ్ టు అనే నినాదంతో గ్రామీణ గ్రంథాలయాలపై పుస్తక మిత్ర స్వచ్ఛంధ సంస్థవారు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జాకబ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : వరికూటి

ప్రజాశక్తి-శింగరాయకొండ



కాలనీ వాసులతో మాట్లాడుతున్న అశోక్‌బాబు

శింగరాయకొండ పంచాయతీ పరిధిలోని రాములమ్మ కాలనీలో సమస్యలను తక్షిణమే షరిష్కరిస్తామని వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు తెలిపారు. రాములమ్మ కాలనీని శుక్రవార పరిశీలించారు. అనంతరం గ్రావస్తులతో సమావేశం నిర్వహించారు. రాత్రి సమయంలో కొందరు యువకులు మద్యం తాగి ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు గ్రామ స్తులు అశోక్‌బాబు దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన అశోక్‌బాబు ఎస్ఐ శ్రీరామ్‌కి ఫోన్ చేసి సమస్యను వివరించి పరిష్కరించాలని సూచించారు. తాగునీరు, కాలువలు, బోరింగ్ సమస్యలపై తక్షణమే అధికారితో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తహశీల్దారుతో మాట్లాడి ఇంటి స్థలాల సమస్య పరిష్కారానికి కషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కోప్షన్ మెంబర్ షేక్ సర్దార్, మాజీ ఎంపిటిసి షేక్ సలీం బాషా, వైసిపి పట్టణ అధ్యక్షుడు షేక్ పటేల్ , పటాన్ రియాజ్ , వార్డు సభ్యుడు కరీం తదితరులు పాల్గొన్నారు.

జీవన ఎరువులను వినియోగించాలి

ప్రజాశక్తి- కంభంరూరల్



క్షేత్రసాయిలో వరిపైరును పరిశీలిస్తున్న అధికారులు

రైతులు జీవన ఎరువులను వినియోగించి రసాయన ఎరువుల మోతాదును తగ్గించాలని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. మండల పరిధిలోని చిన్న కంభం గ్రామంలో వరి సాగు చేసిన రైతులకు ఆత్మ పథకం ద్వారా పిఎస్‌బి, అజోస్పైరిల్లం శుక్రవారం ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం క్షేత్రసాయిలో వరి పైరును పరిశీలించి రైతులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయశాఖ అధికారి వి.వెంకట శేషమ్మ, స్థానిక ఎఒ ఎ. స్వరూప రాణి, విఎఎలు, సర్పంచి సయ్యద్ రసూల్ పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభం



జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ కోన రఘుపతి

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

ప్రతీ ఒక్కరి ఆరోగ్యం గురించి వాకబు చేసి, ముందస్తుగా ఆరోగ్య సమస్యలను గుర్తించి పరిష్కరించడానికే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని ఎంఎల్ఎ కొన రఘుపతి అన్నారు. పట్టణంలోని ఒకటవ వార్డులో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ప్రతి ఇంటిలోకీ వెళ్లి ప్రతి ఒక్కరి ఆరోగ్యం గురించి ప్రభుత్వ సిబ్బంది వాకబు చేస్తారన్నారు. తర్వాత వైద్య శిబిరాల్లో పరీక్షలు చేసి అవసరమైన వారికి మెరుగైన వైద్యాన్ని అందిస్తారన్నారు. ఏవైనా అనారోగ్య సమస్యలు ఉంటే ప్రారంభ దశలోనే వైద్యం చేయించే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖా అధికారి విజయమ్మ, మునిసిపల్ కమిషనర్ భాను ప్రతాప్ పాల్గొన్నారు.

సంతమాగులూరు : ఈనెల 30 నుండి అక్టోబర్ 26వరకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రత్యేక అధికారి రాజేష్ కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, వాలంటీర్లకు అవగాహన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఇఒ దార్ల దినేష్, పిహెచ్‌సి డాక్టర్ నిర్మల్ కుమార్ పాల్గొన్నారు.

వినాయక చవితిని ప్రశాంతంగా జరుపుకోవాలి : డీఎస్పీ



విలేకర్ల సమావేశంలో డిఎస్‌పి ప్రసాదరావు

ప్రజశక్తి - చీరాల

వినాయక చవితి పండుగ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని డిఎస్‌పి ప్రసాదరావు అన్నారు. స్థానిక డిఎస్పీ కార్యాలయంలో ఆయన విలేకరులతో శుక్రవారం మాట్లాడారు. వినాయక చవితి పండుగకు విగ్రహాలను ఏర్పాటు చేసుకునే వాళ్లు తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. ప్రతి విగ్రహానికి కమిటీ ఏర్పాటు చేసుకుని, కమిటీ వివరాలను స్టేషన్లో అందించాలని కోరారు. గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించుకోవాలని అన్నారు. నిమజ్జనం పూర్తి అయ్యేవరకు కమిటీ బాధ్యత వహించాలని అన్నారు. సమావేశంలో వన్ టౌన్ ఇంచార్జి సిఐ సోమశేఖర్, రూరల్ సీఐ మల్లికార్జునరావు ఉన్నారు.

బ్యాంక్ రుణాలు సద్వినియోగం చేసుకోవాలి



సలహా మండలి సమావేశంలో రమణారెడ్డి

ప్రజశక్తి - చీరాల

మండలంలోని కౌలు రైతులు బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి అన్నారు. స్థానిక అగ్రికల్చర్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ఆయన మాట్లాడుతూ కౌలు రైతు కార్డు ఉన్నవారికి బ్యాంకులు పంట రుణాలు ఇస్తాయని అన్నారు. పంట నమోదు, సాగునీరు అంశాలపై వివరించారు. బోయినవారి పాలెం, చీరాల నగర్, ఈపురుపాలెం, విజయనగర్ కాలనీ పంచాయతీ రైతులు వరి పైరు వేసుకోవచ్చని అన్నారు. సమావేశంలో ఎఓ సుమత, నీటిపారుదల ఎఇ పవన్, మండల సభ్యులు గవిని యానాదిరావు, లేళ్ల మోష, గండూరి వెంకట్రావు పాల్గొన్నారు.

ధూళిపూడిలో 'పొలం బడి'



పొలం బడి కార్యక్రమంలో రైతులతో ఎఒ రమేష్‌బాబు

ప్రజాశక్తి - నగరం

మండలంలోని ధూళిపుడిలో రైతు భరోసా కేంద్రము సందర్శించి పోలంబడి కార్యక్రమము నిర్వహించారు ఎఒ వేమూరి రమేష్ బాబు తన సిబ్బందితో కలిసి వరి పంటను పరిశీలించారు. ఆకు చుట్టు పురుగు గమనించారు. నివారణకు క్లోరిఫైరిపాస్ 300ఎంఎల్ 1ఎకరానికి లేక ఏసిపెట్ 300గ్రాములు 1ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చెయ్యాలని రైతులకు సూచించారు. ఈ నెల 25లోపు ఆర్‌బికెలో పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి కె హేమామృతం, ఎఇఒ కె నాగ శ్రీనివాసరావు, గ్రామ వ్యవసాయ సహాయకుడు కె నాగవీరవరప్రసాద్ పాల్గొన్నారు.

జామ పంటలో అధిక లాభాలు



తైవాన్ జామ సాగు చేసిన రైతు

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని లంక గ్రామాల పొలాల్లో తైవాన్ జామ సాగు చేయడానికి రైతులు ఆసక్తి చూపుతున్నారు. ఒక ఎకరంలో 850నుండి వెయ్యి మొక్కలు జామ మొక్కలు పడతాయి. ఒక మొక్క రూ.30 ఉంటుంది. ఈ విధంగా చూసుకుంటే ఒక ఎకరంలో రూ.30వేలు మొక్కలకు ఖర్చు అవుతుంది. పొలంలో జామ మొక్క నాటిన తర్వాత రెండు నెలల నుంచి కాపు కాస్తుంది. కానీ ఆ కాయలను చెట్టు ఎదుగుదల కోసం కాయలను కోసి పారేస్తారు. ఆరు నెలల తర్వాత పూర్తిగా కాపును ఉంచుతారు. మొదటి సంవత్సరం ఒక ఎకరంలో 15టన్నుల దిగుబడి వస్తుంది. టన్ను రూ.30వేలకు రైతులు దగ్గర నుంచి తోట దగ్గరకు వచ్చి కొనుగోలు చేసుకుని వెళ్తారు. ఈ విధంగా ఒక ఎకరాకు రూ.4లక్షల ఆదాయం రైతుకు వస్తుంది. రెండో సంవత్సరం దిగుబడి పెరు గుతుంది. రెండో సంవత్సరం 30 టన్నులు దిగుబడి వస్తుంది. ఈ విధంగా చూసుకుంటే రెండో సంవత్సరం రైతుకి రూ.5లక్షల నుండి రూ.5లక్షల 50వేలు ఆదాయం వస్తుంది. జామ తోటకి ఖర్చు కూడా అలాగే ఉంటుంది. ఒక ఎకరం జామ తోటను సాగు చేయాలంటే రూ.1.50లక్షలు ఖర్చవుతుంది. జామ కాయలకు ప్లాస్టిక్ కవర్లు తొడగడం, వేస్ట్ కొమ్మలను నరకటం, మందుల ఖర్చు కూడా ఎక్కువగానే ఉంటుంది. గత సంవత్సరం గాలులు, తుపానుల వల్ల జామ తోట రైతులు నష్టపోయారని రైతులు చెబుతున్నారు. పకృతి అన్ని విధాల సహకరిస్తే జామ తోట లాభాల పంటని రైతులు చెబుతున్నారు.



గడప గడపకు కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు మోపిదేవి

అర్హత ఉన్న పేదలందరికీ సంక్షేమం

ప్రజాశక్తి -రేపల్లె

అర్హతలున్న పేదలందరికీ గడిచిన నాలుగేళ్లలో ప్రభుత్వం సంక్షేమ పదకాలు అందజేసిందని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ అన్నారు. మండలంలోని చోడయపాలెంలో గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరును తెలుసుకునే నూతన ఒరవడికి సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. టిడిపి ప్రభుత్వం అర్హులైన పేదలకు అందకుండా నిబంధనల కొర్రీ వేశారని, జగనన్న ప్రభుత్వం అర్హులను వెతికి మరీ లబ్ధి చేకూర్చుతోందని అన్నారు. ఎటువంటి అవినీతికి తావు లేకుండా సంక్షేమ ఫలాలు అందుతున్నాయని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. లబ్ధిదారుల వివరాలతో కూడిన కరపత్రాలు అందజేశారు. మరోసారి జగన్‌ను సిఎంగా గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి రూరల్ కన్వీనర్ గాదె వెంకయ్య బాబు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




సిఐటియు జిల్లా సమావేశంలో మాట్లాడుతున్న ధనలక్ష్మి

కార్మిక వర్గం ఐక్యం కావాలి: ధనలక్ష్మి

ప్రజాశక్తి - బాపట్ల

బిజెపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్య పోరాటం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె ధనలక్ష్మి అన్నారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో శుక్రవారం జరిగిన సిఐటియు జిల్లా కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. సమావేశానికి ఎం వసంతరావు అధ్యక్షత వహించారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మత కొట్లాటలు సృష్టించి రాజకీయంగా లబ్ధి పొందాలని బిజెపి ప్రయత్నం చేస్తుందని అన్నారు. కార్మిక వర్గం మధ్య చీలికలు తీసుకొచ్చే మతోన్మాద చర్యలను తిప్పి కొట్టాలని కోరారు. జిల్లాలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ అన్నారు. పంచాయితీల్లో రెండు నుండి పది నెలలకుపైగా పెండింగ్ ఉన్న జీతాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో పెద్ద ఎత్తున పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలన్నారు. సమావేశంలో సిఐటియు నాయకులు జి ప్రతాప్ కుమార్, కె శ్రీనివాసరావు, బి హనుమంతరావు, కె లక్ష్మి, ఎంసిహెచ్ వీరాంజనేయులు, బుచ్చిరాజు, ఆదాం పాల్గొన్నారు.



ఇఒఆర్‌డిగా బాధ్యతలు తీసుకున్న మూర్తికి అభినందనలు

చినగంజాం ఇఒఆర్‌డిగా మూర్తి

ప్రజాశక్తి - వేటపాలెం, చిన్నగంజాం

చిన్నగంజాం ఒఓపిఆర్‌డిగా వికెజి మూర్తి శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈసందర్భంగా మండలంలోని వివిధ పంచాయతీల కార్యదర్శులు ఆయనను కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరువ చేయాలని సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యం ఎప్పటికప్పుడు మెరుగుపరచాలని అన్నారు. విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వం వహించిన సహించేది లేదని అన్నారు. ఎంపీడీవో కే స్వరూప రాణి ఆయనకు పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు. కార్యదర్శులు మస్తానరావు, సూర్యనారాయణ, కృపారావు, భారతి పాల్గొన్నారు



దసరా ఉత్సవాలకు సిద్దా సుధీర్‌కు ఆహ్వానం

దసరా నవరాత్రులకు శిద్దాకు ఆహ్వానం

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో జరిగే దసరా నవరాత్రి ఉత్సవాలకు టిటిడి బోర్డు మెంబర్ శిద్దా సుధీర్‌ను దేవస్థానం కమిటీ అధ్యక్షులు పత్తి ముత్తు కుమరన్ శుక్రవారం ఆహ్వానించారు. ఒంగోలులోని సుధీర్ స్వగృహానికి వెళ్లి ప్రత్యేకంగా ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో కమిటి కార్యదర్శి శ్రీరామ్ గోవర్ధనరావు, వైశ్య సంఘం కార్యదర్శి బాపనపల్లి విప్రనారాయణ, విరూపాక్ష యువజన సంఘం అధ్యక్షులు దోగుపర్తి బాలకృష్ణ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రతినిధి హరి ప్రసాద్ పాల్గొన్నారు.



విద్యార్థికి ర్థిక సహాయం అందజేస్తున్న డిఎస్‌పి

పేద విద్యార్థికి ఆర్థిక సాయం

ప్రజశక్తి - చీరాల

పేద విద్యార్థికి ఈపురిపాలెంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న నరేష్ రూ.5వేల ఆర్థిక సాయం చేయడం అభినందనీయమని డీఎస్పీ ప్రసాదరావు అన్నారు. స్థానిక డిఎస్పీ కార్యాలయంలో విద్యార్థికి డిఎస్‌పి చేతుల మీదగా నగదును శుక్రవారం అందజేశారు. బండారు నాగేశ్వరావు కాలనీకి చెందిన నిహారిక అనే విద్యార్థిని పదిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి కడప జిల్లాలోని ట్రిబుల్ ఐటీలో సీటి సాధించింది. విద్యార్థి బాగా చదువుకొని ఉన్నతంగా రాణించాలని ఆయన ఆకాంక్షించారు.



విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్ చంద్రిక

'విద్యాభారతి' విద్యార్థుల ప్రతిభ

ప్రజశక్తి - చీరాల

స్థానిక ఎన్ఆర్ అండ్ పిఎం హైస్కూల్ గ్రౌండ్లో జరిగిన అండర్ 14,17 బాల బాలికలు క్రీడల్లో మండలంలోని ఈపురుపాలెం శ్రీ విద్యాభారతి స్మార్ట్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. జిల్లా స్థాయిలో అండర్ 17విభాగంలో జిల్లా స్థాయిలో జరుగనున్న వాలీబాల్ క్రీడల్లో ఆడేందుకు ఎన్ అమర్నాథ్, ఎస్‌కె సమీర్ వాలీబాల్ స్థానం దక్కించుకున్నారు. ఈ సందర్భంగా విద్యా భారతి స్మార్ట్ స్కూల్ డైరెక్టర్ ఎం వాసవి చంద్రిక, ప్రిన్సిపాల్ భరత్ ఎంపికైన విద్యార్థులతోపాటు పిఇటి మధు బాబుని అభినందించారు. చదువు తోపాటు క్రీడలపట్ల విద్యార్థులను ప్రోత్సహించాలని అన్నారు. జిల్లా స్థాయి పోటీల్లోనూ ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించాలని అన్నారు. కార్య క్రమంలో స్పోర్ట్స్ ఇంచార్జీలు జి పద్మావతి, జి శ్రీకాంత్, సురేంద్ర పాల్గొన్నారు.

హనుమంతునిపాడులో సిపిఎం పాదయాత్ర



పాదయాత్ర బృందానికి స్వాగతం పలుకుతున్న ప్రజలు



సమస్యలు అడిగి తెలుసుకుంటున్న పాదయాత్ర బృందం

ప్రజాశక్తి- హనుమంతునిపాడు

ప్రకాశాన్ని వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చాలని, జిల్లా అభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన పోరుబాట -పాదయాత్ర శుక్రవారం హనుమంతునిపాడు మండలానికి చేరింది. పాద యాత్ర బృందానికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బృందం నాయకులు జివి. కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, వెల్లంపల్లి ఆంజనేయులు, కె.రమాదేవి, పి. కల్పన, బి. రఘురామ్, వి. బాలకోటయ్య, డికెఎం. రఫి, కె. మాల్యాద్రి, సిహెచ్.వినోద్, సిపిఎం మండల నాయకులు ఊసా వెంకటేశ్వర్లు, ఎస్.తిరుపతి రెడ్డి, రత్నారెడ్డి, బి.ఎసురత్నం, సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

పోరుబాట-పాదయాత్రను జయప్రదం చేయండి

కనిగిరి : కనిగిరి మండలం, పట్టణంలో సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 16న సిపిఎం పోరుబాట-పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు సిపిఎం కనిగిరి పట్టణ కమిటీ కార్యదర్శి పిసి. కేశవరావు తెలిపారు. ఈ పాదయాత్రలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. 16న ఉదయం 9:30 గంటలకు కనిగిరి పట్టణంలోని చెక్ పోస్ట్ నుంచి పామూరు బస్టాండ్ వరకూ ప్రదర్శన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 10:30 గంటలకు పామూరు బస్టాండ్ సెంటర్లో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బహిరంగ సభలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ. గఫూర్ ,జిల్లా కార్యదర్శి ఎస్డి హనీఫ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి. కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు పాల్గొంటారని తెలిపారు. కనిగిరిలో ట్రిపుల్ ఐటి కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో అన్ని వార్డులలో మౌలిక వసతులు కల్పనకు చర్యలు చేపట్టాలన్నారు. సొంత ఇంటి స్థలం లేని వారికి మరియు ప్రభుత్వ భూమిలో నివసిస్తున్న వారికి ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వ అసైన్డ్ భూముల్లో వేసిన అక్రమ వెంచర్లను తొలగించి సెటిల్మెంట్ భూముల్లో వేసిన వెంచర్లకు అప్రూవల్ ఇవ్వాలన్నారు. కనిగిరి పట్టణంలో ఇంటింటికీ కులాయి ద్వారా సురక్షిత జలాలు అందించేందుకు చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కనిగిరి ప్రభుత్వ వైద్యశాలను 50 పడకల నుంచి వంద పడకల వైద్యశాలగా అప్ గ్రేడ్ చేయాలన్నారు. మత్తు వైద్యుడు, సిబ్బందిని నియమించి వైద్యసేవలు సమర్థవంతంగా అందేలా చూడాలన్నారు. టిడ్కో గహాల నిర్మాణం పూర్తిచేసే లబ్ధిదారులకు పంపిణీ చేసేలా రూ 100 కోట్లు కేటాయించాలన్నారు. జగనన్న కాలనీలోని గహాలబ్ధిదారులకు రూ.5లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

గ్యాస్ క్రిమటోరియాన్ని ప్రారంభించండి

సిపిఎం ప్రతినిధి బృందం డిమాండ్



మాట్లాడుతున్న జివి. రమేష్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగరంలో ఆర్టిసి బస్టాండ్ పక్కన ఉన్న శ్మశాన వాటికలో గ్యాస్ క్రిమటోరి యాన్ని ప్రారంభించాలని సిపిఎం ప్రచార జాత ప్రతినిధి బందం డిమాండ్ చేసింది. 33 34 35 36 37 46 డివిజన్లలో సిపిఎం బృందం శు క్రవారం ప్రచారం నిర్వహిం చారు ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి జిజరమేష్ మాట్లాడుతూ శ్మశాన వాటికలో ఒక్కొక్క మృతదేహానికి రూ.9000 వసూలు చేస్తున్నారని, దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారన్నారు. గ్యాస్ క్రిమటోరియం మృతదేహం కాల్చడానికి సిద్ధంగా ఉన్నా నగరపాలక సంస్థ ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యం కారణంతో ప్రారంభించలేదన్నారు ఈవిషయమై అనేకసార్లు అర్జీలు ఇచ్చినా స్పందించడం లేదన్నారు. శ్మశావాటికలో మౌలిక వసతులు కల్పించాలన్నారు. ప్రహరీ. వాచ్ మెన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో సిపిఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు దామా శ్రీనివాసులు, తంబి శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులు ఎస్డి.హుస్సేన్, తంగిరాల మహేష్, కొర్నెపాటి శ్రీనివాసులు, సిపిఎం సీనియర్ నాయకుడు మారెళ్ళ సుబ్బారావు, శాఖ కార్యదర్శులు టి.సురేష్, ఎస్కె.పీరు సాహెచ్, రావూరి శ్రీనివాసరావు, ఎం. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-పెద్దారవీడు

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత చీదెళ్ల లక్ష్మణరావు, మండల ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత బండారు నాగరాజుకు మండల పరిధిలోని కలనూతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అభినందన సభను నిర్వహించారు. ఈ కార్యకమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు పి. వెంకటరావు, తర్లుపాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, యుటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ శ్రీరాములు, ఉపాధ్యాయులు రామకష్ణ, రామిరెడ్డి, మహేష్, మల్లికార్జున, కష్ణారెడ్డి, మూర్తి, సులోచన, రమణారెడ్డి, ఏడుకొండలు, ఆదినారాయణ, ప్రభాకర్ పాల్గొన్నారు. **యర్రగొండపాలెం :** జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శాసనాల లలితను మండలంలోని గురిజేపల్లి ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జాకబ్ అధ్యక్షతన ఎంఇఒ ఆంజనేయులు శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ నిరంతరం విద్యార్థుల శ్రేయస్సు కోసం పరితపిస్తూ వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తూ, వారి విద్యాభివృద్ధికి కృషిచేస్తున్న ఉపాధ్యాయురాలు శాసనాల లలిత అక్షరాల అవార్డుకు అర్హులన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ చైర్మన్ హేమ్లా నాయక్, సర్పంచి జ్యోతి, ఉపాధ్యాయులు నాగరాజు, ప్రభాకర్, లక్ష్మిబాయి, సునీత, గురమ్మ, మహేశ్వరి, సక్రూబాయి తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజూ కొనసాగిన టిడిపి దీక్షలు



గిద్దలూరులో దీక్షలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా టిడిపి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం రెండో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. చంద్రబాబు నాయుడును బేషరత్తుగా విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం పరిశీలకులు వేములకొండ శ్రీనివాస్, టిడిపి మండల కన్వీనర్లు చేకూరి సుబ్బారావు, పయ్యావుల ప్రసాద్, నాయకులు చేకూరి ఆంజనేయులు, చిట్టేల వెంగళరెడ్డి, కోటయ్య, షేక్ మస్తాన్‌వలి, రమణమ్మ, షేక్ ఇస్మాయిల్, నాగిరెడ్డి, సుబ్రమణ్యాం, ఎంఐ ప్రసాద్, కిశోర్, మహేష్ నాయుడు, రఫీ, షేక్ చిన్నవలి, గురిజేపల్లి జిలాని, భాస్కర్, నాసర్‌రెడ్డి, సిపిఐ నాయకులు చెన్నయ్య, శ్రీనివాసులు, రామయ్య పాల్గొన్నారు. **గిద్దలూరు :** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ, నియంత పై పోరాటం కోసం మేము సైతం బాబుకు తోడుగా అనే నినాదంతో టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు 3వ రోజు రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివద్ధి గురించి పట్టించుకొని జగన్ మోహన్ రెడ్డి చంద్రబాబునాయుడును అక్రమ అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ దీక్షలోల టిడిపి మండల అధ్యక్షుడు బండ్లమూడి ఆంజనేయులు యాదవ్, ప్రధాన కార్యదర్శి కొనతం రంగారెడ్డి, నాయకులు బండి నారాయణ రెడ్డి, చేగిరెడ్డి చిన్న కాశిరెడ్డి, మాజీ ఎంపిటిసి మండ్ల రంగయ్య పాల్గొన్నారు.



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ అర్పణా షాపర్

విద్యార్థులకు కంటి పరీక్షలు

ప్రజాశక్తి-కొత్తపట్నం

కొత్తపట్నంలోని శ్రీవాణి విద్యానికేతన్ స్కూల్‌లో ఒంగోలు మోడరన్ ఐ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు శు క్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మారం వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ కంటి సంబంధిత వ్యాధులు పౌష్టికాహారం లోపం వల్ల వస్తాయని తెలిపారు. విద్యార్థులు సెల్ ఫోన్, టీవీలు ఎక్కువగా చూడటం మంచిది కాదన్నారు.అనంతరం విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి కంటి సమస్యలు ఉన్న వారిని గుర్తించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమణారెడ్డి, డాక్టర్ అర్పణాషాపర్, హాస్పిటల్ పిఆర్‌ఒ నరేష్, సిబ్బంది పి. ప్రసాద్ ఎ.కిరణ్ కుమార్, కె.సురేంద్ర, స్కూల్ కరస్పాండెంట్ చేపల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలం నల్లమల అటవీ ప్రాంతంలోని గాంధీ నగర్ చెంచు గూడెంలో పాలుట్ల ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ పి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. జ్వరాలతో బాధ పడుతున్న చెంచు గిరిజనులకు రక్త పరీక్షలు నిర్వహించి అవరమైన మందులు అందజేశారు. రక్తహీనతతో బాధ పడుతున్న వారికి ఐరన్ టానిక్‌లు, ప్రొటీన్ పౌడర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ పి.చంద్రశేఖర్, హెల్త్ సూపర్ వైజర్ ఎంవి.రమణమ్మ, వైద్య సిబ్బంది మాధవీలత, జానారెడ్డి, రమణమ్మ, నలగాటి వెంకట్రామయ్య నాయుడు, ఆశా వర్కర్ ఆషా తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-కొమరోలు

రెడ్డిచెర్ల, సురవారిపల్లి గ్రామాలలో లబ్ధిదారులకు వైఎస్ఆర్ పింఛను కానుకను ఎంపిపి కామూరి అమూల్య శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఉమాదేవి, ఎంపిటిసిలు దోమతోటి నిర్మల శ్రీనివా సరెడ్డి, సురవారిపల్లి సర్పంచి కాశమ్మ, బాదినేనిపల్లి సర్పంచి జయరామిరెడ్డి, ఎంపిడిఒ కార్యా లయ సూపరింటెంట్ శ్రీనివాస కుమార్ పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని అల్లీనగరంలో నూతనంగా మంజూరైన పింఛన్లను ఎంపిటిసి జె.వేంకట రమణ, వైసిపి నాయకుడు బంగారు విశ్వరూపం లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గోల్కొండ చాంద్‌బాషా, అబ్దుల్ సుభాన్, రామ లింగయ్య, ~గేంద్ర, సత్తార్, కానుగారి లింగయ్య పాల్గొన్నారు.

ఈ క్రాప్ నమోదు పరిశీలన

ప్రజాశక్తి-కొమరోలు

ఈనెల 30లోపు ఇకెవైసి, ఈ క్రాప్ నమోదు ప్రక్రియను రైతులు పూర్తి చేసుకోవాలని ఎఒ రాజశ్రీ తెలిపారు. ఇకెవైసి పంట నమోదు ప్రక్రియను శు క్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ మండల పరధిలోని అన్ని గ్రామాల్లో పంట నమోదు 6,600 ఎకరాల్లో పూర్తి అయినట్లు తెలిపారు. ఇప్పటికీ పంట నమోదు, ఇకెవైసి పూర్తి చేయించుకోని రైతులు ఈనెల 30 లోపు తప్పని సరిగా పూర్తి చేయించుకోవాలన్నారు. పంట నమోదు చేయించుకో రైతులకు ప్రభుత్వం అందజేసే రాయితీలు పొందేందుకు అర్హులు కారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎలు, విఆర్ఒలు పాల్గొన్నారు

వ్యవసాయ విద్యలో మిశ్రమ జ్ఞానార్జన అవసరం

ప్రజాశక్తి - బాపట్ల

జాతీయ వ్యవసాయ విద్యా వ్యవస్థలో మిశ్రమ జ్ఞానార్జన ప్రధాన వేదిక కావాలని ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ డీన్ అఫ్ అగ్రికల్చర్ నోడల్ అధికారి పి సుధాకర్ అన్నారు. స్థానిక వ్యవసాయ కళాశాలలో వ్యవసాయ విద్యాబోధనలో ఆన్ లైన్ విద్య, విద్యార్థులతో ముఖాముఖి బోధన అనే అంశంపై జరిగిన సెమినార్‌లో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ నూతన వ్యవసాయ విద్యా విధానం – 2020 అనుసరించి కళాశాలల్లో విద్యా బోధనా విధానాల్లో మార్పులు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. మారుతున్న వ్యవసాయ పద్ధతులు, నూతన వంగడాల ఆవిష్కరణ, అధిక దిగుబడుల సాధన, వ్యవసాయంలో అధునాతన యాంత్రికరణ అంశాలపై ప్రస్తుతం వ్యవసాయ విద్య తరగతి గదుల్లోనే నిర్వహిస్తున్నారని అన్నారు. ఆన్ లైన్ విద్యా బోధన కూడా ఇకపై విద్యార్థులకు అందించే దిశగా ప్రణాళిక రూపకల్పన జరుగుతోందన్నారు. కళాశాలలో మిశ్రమ జ్ఞానార్జన



టాన్‌లైన్ విద్యాబోధనపై వ్యవసాయ కళాశాలలో సెమినార్

బోధనపై తీసుకోవలసిన చర్యలపై ఈ వర్క్ షాప్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో ఇండియన్ కౌన్సిల్ అఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్, ఇండియన్ అగ్రికల్చరల్ స్టాటిస్టిక్స్ రీసెర్చ్ ఇన్ స్టిట్యూట్, కొత్త ఢిల్లి ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం సంయుక్తంగా నిర్వహించిన వ్యవసాయ విద్యా వ్యవస్థ – మిశ్రమ జ్ఞానార్జన అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహించినట్లు తెలిపారు. ఇండియన్ అగ్రికల్చరల్ స్టాటిస్టిక్స్ రీసెర్చ్ ఇన్ స్టిట్యూట్‌కు చెందిన ఎన్ఏహెచ్‌ఏపి, ప్రిన్సిపాల్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ సుదీప్ మార్వా ఆన్ లైన్ ద్వారా వ్యవసాయ ఆన్లైన్ విద్య బోధనపై వివరించారు. అష్రఫుల్ హక్, సప్నా నిగమ్, కనిష్క అగర్వాల్, వికాస్ పూనియా ప్రత్యక్ష బోధనపై వివరణ ఇచ్చారు. విశ్వవిద్యాలయ పరిధిలో 6 వ్యవసాయ కళాశాలలు, 4వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలు, ఒక కమ్యూనిటీ సైన్స్ కళాశాల, వ్యవసాయ విశ్వ విద్యాలయ అనుబంధ కళాశాలల బోధనా సిబ్బంది, వర్క్ షాప్ శిక్షణలో పాల్గొన్నారు. వర్క్ షాప్‌కు ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ సమాచార సాంకేతిక విభాగానికి చెందిన సురేష్, జాఫర్ అహ్మద్, ఖయ్యూమ్ అహ్మద్, రాజ్ కుమార్, ఎన్ఏహెచ్‌ఏపి కో ఆర్డినేటర్లు కె చంద్రశేఖర్, వి సీతారాంబాబు, బి రత్నకుమారి అనుసంధాల కర్తలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో కళాశాల ఏడి వి శ్రీనివాసరావు, వివిధ కళాశాలలకు చెందిన వ్యవసాయ బీఎస్సీ విద్యార్థులు, బోధన సిబ్బంది పాల్గొన్నారు.

నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలి

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

పరిశోధన రంగంలో రాణించాలంటే అవిశ్రాంత శ్రమ ఉండాలనీ ఇస్రో శాస్త్రవేత్త సిహెచ్ శ్రీనివాసరావు అన్నారు. సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య 163వ జయంతి సందర్భంగా 56వ ఇంజనీర్స్ డే సంబరాలు శుక్రవారం బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో జరిగాయి. డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పరిశోధన రంగంలో రాణించాలంటే ఆత్మ విశ్వాసం, అవిశ్రాంత పరిశ్రమ ఉండాలని అన్నారు. నేటి యువతరం పరిశోధనా రంగంవైపు పయనించి దేశం గర్వపడేలా సమాజ అభివృద్ధికి దోహదపడే నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలని అన్నారు. కళాశాలతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. 1988–1992బ్యాచ్‌లో తాను మెకానికల్ ఇంజనీరింగ్ చదువుకున్నానని తెలిపారు. హెక్సవేర్ టెక్నాలజీస్ హెడ్ హెచ్ అర్ సౌగతా సెను మాట్లాడుతూ నేటి సాంకేతిక విద్యార్థులు భావ వ్యక్తీకరణ సామర్థ్యాన్ని పెంచుకోవాలని అన్నారు. ఆధునిక కంప్యూటర్ విజ్ఞానంపై మంచి పట్టు సాధిస్తే ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ ముప్పలనేని శ్రీనివాసరావు సభకు అధ్యతక్ష వహించారు. భారత రత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్యను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. బాపట్ల ఎడ్యుకేషన్ కార్యదర్శి మానం నాగేశ్వరరావు మాట్లాడుతూ కళాశాల కల్పించుచున్న ఆధునిక వనరులను వినియోగించుకుని అనుకున్న లక్ష్యాలను సాధించాలని తెలిపారు. సొసైటీ వైస్ ప్రెసిడెంట్ డీ రామమోహనరావు, జాయింట్ సెక్రటరీ కె హరిపద్మప్రసాద్, కోశాధికారి టి రామకృష్ణ, టి సుబ్బారావు, ప్రిన్సిపాల్ షేక్ నజీర్, కళాశాల డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ నిరంజన్ బాబు పాల్గొన్నారు.



బిఇసిలో విశ్వేశ్వరయ్య జయంతి సభలో ఇస్రో శాస్త్రవేత్త

లక్ష్యాలను సాధించాలి

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

పొదుపు సంఘాలు లక్ష్యాలను సాధించాలని డిజిఎం శ్రీనివాసరావు అన్నారు. స్థానికి వెలుగు కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. తీసుకున్న రుణాలను సకాలంలో జమచేసేలా కృషి చేయాలని సూచించారు. సమావేశానికి ఏపిఎం తేళ్ళ మోహన్‌రావు అధ్యక్షత వహించారు. సమావేశంలో సిసిలు విజయ్‌కుమార్, రాజశేఖర్, అంజిరెడ్డి పాల్గొన్నారు.

టిడిపికి జనసేన మద్దతు

ప్రజాశక్తి - పర్చూరు

జనసేనాని కళ్యాణ్ ఆదేశాలతో టిడిపికి మద్దతు ఇస్తున్నట్లు జనసేన నాయకులు ఆలా అనిల్ కుమార్ తెలిపారు. ప్రజాసమస్యలపై టిడిపితో కలిసి ఉద్యమం చేయనున్నట్లు తెలిపారు. మరోసారి జగన్ గెలిస్తే బీహార్ పరిస్థితులు వస్తాయన్నారు. యువత భవిష్యత్తు, అభివృద్ధి, సంక్షేమం కోసం జగన్‌కు బుద్ధి చెప్పాలని కోరారు. అధిష్టానం ఆదేశిస్తే జిల్లాలో ఎక్కడి నుండైనా పోటీ చేసేందుకు తాను సిద్దంగా ఉన్నట్లు తెలిపారు.



జగనన్న సురక్ష కార్యక్రమంలో డిపిఒ

జగనన్న ఆరోగ్య సురక్ష

ప్రజాశక్తి - కర్లపాలెం

ప్రజారోగ్య పరిరక్షణకే జగనన్న ఆరోగ్య సురక్ష అని డిపిఓ రాంబాబు అన్నారు. చింతయపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటికి తిరిగి శుక్రవారం సర్వే నిర్వహించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఫ్యామిలీ డాక్టర్ విధానంతో వైద్య సేవలను ప్రజల ముంగిటకే చేర్చారన్నారు. కార్యక్రమంలో తహశీల్దారు కేశవనారాయణ, ఎంపీపీ యారం వనజ, జడ్పిటిసి వేణుగోపాలరెడ్డి, ఎంపిటీసీ లక్ష్మణ్ పాల్గొన్నారు.

పంగులూరు : ప్రజల ఆరోగ్య సమస్యలకు సత్వర వైద్యం అందించడమే ఆరోగ్య సురక్ష లక్ష్యమని హౌసింగ్ పీడీ, మండల ప్రత్యేక అధికారి ప్రసాద్ అన్నారు. రామకూరులో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామాంజ నేయులు, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రాయిని వెంకట సుబ్బారావు, నాయకులు అడ్డగడ ఆంజనేయులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

మేలైన దిగుబడుల కోసం రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని డిఆర్‌సి డిడిఎం విజయనిర్మల అన్నారు. మండలంలోని పావులూరులో పొలంబడి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త సురేష్ మాట్లాడుతూ గులాబి పురుగును నియంత్రించేందుకు సస్య రక్షణ చర్యలు పాటించాలని తెలిపారు. ప్రత్తిలో పచ్చదోమ నివారణకు లింగాకర్షణ బుట్టలు, పసుపు తెలుపు, నీలం రంగు జిగురు అట్టలను ఎకరాకు 8నుండి 10వరకు ఏర్పాటు చేసుకోవాల న్నారు. కార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త ఎంసి ఓబయ్య, ఎఒ నార్నె వేణుగోపాల్, గ్రామ వ్యవసాయ సహాయకులు వినయ్ పాల్గొన్నారు.



రైతులకు సూచనలిస్తున్న డిడిఎం విజయనిర్మల

మార్టూరు రూరల్ : ఖరీఫ్‌లో పంటలు సాగుచేసిన రైతులు అందరు తప్పని సరిగా పైరు నమోదు చేయించుకోవాలని ఎడిఎ కెవి శ్రీనివాసరావు కోరారు. స్థానిక ఆర్‌బికెలో మండల వ్యవసాయ సలహా సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడిఎ మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రంలో ఈనెల 30లోగా తమ పైరు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని కోరారు. రైతు భరోసా నగదు జమ కాని అర్హులైన వాళ్లు ఆర్‌బికెలో సంప్రదించాలని ఏఓ వీరగంధం చెప్పారు. పిఎం కిసాన్ పథకంలో ఈ నెల 30లోపు ఈకేవైసీ చేయించుకోకాపోతే వారికి 15వ విడత నగదు జమ కాదని తెలిపారు. ఉద్యాన శాఖ ద్వారా రైతులకు తైవాన్స్ ప్రేయర్లు అందజేస్తుందని ఉద్యాన శాఖ అధికారి బాణావత్ హనుమంత్ నాయక్ తెలిపారు.

సచివాలయంలో అందని సేవలు

ప్రజాశక్తి - రేపల్లె

కోవిడ్ సమయంలో సేవలందించి ప్రశంశలు పొందిన సచివాలయ సిబ్బంది ఇప్పుడు విమర్శలు ఎదుర్కొంటున్నారు. సచివాలయాలకు ప్రజలు ఎందుకు వస్తున్నారో కూడా పట్టించుకోవడంలేదు. పట్టణంలోని 4, 5వార్డు సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ రెండు రోజులు నుండి సెలవు పెట్టడంతో జగనన్న చేదోడు కొత్త అప్లికేషన్లను తీసుకెళ్లిన లబ్ధిదారులను సచివాలయ ఉద్యోగులు ఎవరు పట్టించుకోలేదని లబ్ధిదారుడు ఆరోపించారు. ఇదేమిటని డిజిటల్ అసిస్టెంట్‌ను లబ్ధిదారుడు వేముల రఘు ప్రశ్నించగా తనకు సంబంధంలేదని బదులిచ్చినట్లు తెలిపారు. ఏదేమైనా ఉంటే వెల్ఫేర్ అసిస్టెంట్‌కి ఫోన్ చేసుకోండి, లేకపోతే రేపు రండి, తనతో మాట్లాడటం వల్ల ఎటువంటి ఉపయోగం లేదని, తన సమయం వృదా చేయొద్దంటూ బాధితుడితో దురుసుగా మాట్లాడినట్లు తెలిపారు. ప్రజలతో గౌరవప్రదంగా సచివాలయ సిబ్బంది ప్రవర్తించేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



సచివాలయంలో లబ్ధిదారుల అవస్థలు



కాలువల్లో పూడిక తీయిస్తున్న పంచాయితీ అధికారులు

మురుగు తొలగిస్తున్న అధికారులు

ప్రజాశక్తి కదనానికి స్పందన

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక 8, 9వార్డుల్లో మురుగునీరు తొలగించేందుకు అధికారులు పనులు ప్రారంభించారు. ఇళ్లచుట్టూ మురుగునీటి సమస్యపై రెండు రోజుల క్రితం ప్రజాశక్తిలో కదనం ప్రచురితమైంది. ఆతర్వాత అధికారులు జోక్యం చేసుకున్నారు. ఉన్నతాధికారుల ఒత్తిడితో గత రెండు, 3రోజుల క్రితం తాత్కాలికంగా నీటిపారుదలకు చర్యలు చేపట్టిగా దాని ద్వారా మురుగు నీటి పారుదల పూర్తిగా పోలేదు. దీంతో మరోసారి ప్రోక్లైన్తో విశాలవంతమైన కాలువను తవ్వించి మురుగునీరు పూర్తిగా బయటికి వెళ్లే విధంగా చర్యలు చేపట్టారు. కాలువ పూడిక తీతకు అడ్డుగా ఉన్న గృహాల యజమానులకు ముందుగానే పంచాయతీ ద్వారా నోటీసులు ఇచ్చారు. కాలువకు అడ్డుగా ఉన్న ప్రహరీ గోడలు, మరుగుదొడ్లు తొలగించారు. పంచాయతీ కార్యదర్శి కోట శ్రీనివాసరావు, సర్పంచ్ ద్వారా రవికిరణ్మయి, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీరాములు దగ్గరుండి పనులు పర్యవేక్షించారు.



పోలీసు స్టేషన్లో అగ్రిగోల్డ్ బాధితులు

అగ్రిగోల్డ్ బాధితులపై నిర్బంధం

ప్రజాశక్తి - భట్టిప్రోలు : అగ్రిగోల్డ్ బాధితులు విజయవాడలో చేపట్టిన ధర్నాకు వెళ్లకుండా అసోసియేషన్ నాయకులను పోలీసులు శుక్రవారం నిర్బంధించారు. రేపల్లె కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ, సిపిఐ వేమూర నాయకులు బండారు శ్రీనివాసరావు, ఏఐటీయూసీ నాయకులు నాంచారయ్యలను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి నిర్బంధించారు. వారిపై బైండోవర్ కేసు నమోదు చేశారు. ధర్నాకు ఎలాంటి అనుమతి లేదని ఎస్సై అంబటి చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకుంటానని ఇచ్చిన హామీ నేటికీ అమలు కాలేదన్నారు. హామీ అమలు చేయాలని అగ్రిగోల్డ్ బాధితులు విజయవాడలో ధర్నా తలపెట్టినట్లు తెలిపారు. తమను పోలీసులు నిర్బంధించటం ఆమానుషమని అన్నారు. తమ సమస్య పరిష్కారం అయ్యేవరకు పోరాటం చేస్తామన్నారు.

ముగిసిన ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలు

ప్రజాశక్తి - వేటపాలెం : మండలంలోని పందిళ్ళపల్లి హైస్కూల్లో రెండు రోజులుగా జరుగుతున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలు శుక్రవారం ముగిశాయి. తొలి రోజు అథ్లెటిక్స్ రన్నింగ్, జంపింగ్, షాట్ పుట్ పోటీలు జరిగాయి. రెండో రోజు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, టెన్నికాయిట్, బాల్ బాడ్మింటన్ పోటీలు జరిపారు. 9ఉన్నత, 7 ప్రాథమికోన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. పోటీలను కర్న నాగేశ్వరరావు, తోట వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులతో నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు.

పౌష్టికాహార మహోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు : మండలంలోని పెద్దపులిపర్రులో అమృతులూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో వెల్లటూరు సెక్టార్ పరిధిలో శుక్రవారం పౌష్టికాహార మహెూత్సవ ర్యాలీ నిర్వహించారు. ఎంపీపీ డివి లలిత కుమారి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో అధిక పోషక విలువలు కలిగిన ఆకుకూరలను తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం గర్భిణీలు, బాలింతలకు అంగన్వాడీల కేంద్రాల ద్వారా అవసరమైన పోషక పదార్థాలు అందజేస్తుందని తెలిపారు. వీటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగ చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ మాణిక్యం, నాయకులు మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

కొనసాగుతున్న టిడిపి నిరసన దీక్షలు



కొల్లూరు దీక్షలో మాజీ మంత్రి పుల్లారావు



రేపల్లెలో నిరసన దీక్షలో టిడిపి నేతలు



బాపట్లలో టిడిపి నిరసన దీక్షలో నరేంద్రవర్మ

ప్రజాశక్తి - కొల్లూరు

చంద్రబాబు అక్రమ అరెస్టు, టిడిపి శ్రేణులపై జరిగిన దమనకాండ, జగన్ రెడ్డి కక్షపూరిత రాజకీయాలకు నిరసనగా శుక్రవారం కొల్లూరు హై స్కూల్ రోడ్డు రిక్రియేషన్ క్లబ్ పక్కనున్న ఖాళీ స్థలంలో రిలే నిరాహార దీక్షలు చేశారు. మాజీ మంత్రులు నక్క ఆనందబాబు, పత్తిపాటి పుల్లారావు మాట్లాడారు. రాష్ట్రాభివృద్ధి, యువతకు ఉపాధి కోసం కష్టపడ్డ చంద్రబాబుపై కక్షపూరిత వైఖరితో అరెస్టులు చేయడం దురదృష్టకరమని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి చంద్రబాబు రెండు కళ్లుగా చూశారని అన్నారు. చంద్రబాబు అరెస్టు రాజకీయ కక్ష సాధింపులకు పరాకాష్ట అన్నారు. జగన్ విధ్వంస పాలనపై ప్రజలను చైతన్యవంతులను చేయాలని అన్నారు. ప్రజాస్వామ్యం ప్రమాదకరంలో పడిందన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి తూట్లు పొడిచారని అన్నారు. రాజకీయంగా చంద్రబాబును ఎదుర్కొనే ధైర్యం లేక తప్పుడు కేసులతో అక్రమ అరెస్టులు చేశారని అన్నారు. అధికారం ఎవ్వరికీ శాశ్వితం కాదనేది గుర్తుపెట్టుకుని అధికారులు, పోలీసులు ఉద్యోగం చేయాలని అన్నారు. దీక్షల్లో మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య, టిడిపి మండల అధ్యక్షులు మైనేని మురళికృష్ణ, జొన్నలగడ్డ విజయ్ బాబు, తూనుగుంట్ల సాయిబాబు, కనగాల మధుసూధన ప్రసాద్, జనసేన, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

రేపల్లె : చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఎంఎల్ఎ అనగాని సత్యప్రసాద్ ఆదేశాలతో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ వైసీపీ కక్ష పూరితంగా కేసు నమోదు చేసి జైలుకు పంపారని ఆరోపించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ టిడిపితో కలిసి పనిచేయాలని ప్రకటించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సంఘం డైరీ డైరెక్టర్ నర్రా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ సీమెన్స్, డిజైన్టెక్ సంస్థలతో స్కిల్ డెవలప్మెంట్ ఒప్పందంపై అప్పటి ప్రభుత్వ కార్యదర్శి ప్రేంచంద్రరెడ్డి గుజరాత్ వెళ్లి పరిశీలించి ఆ కంపెనీలను ఆంధ్రకు తీసుకు వచ్చారని చెప్పారు. ఆర్థిక శాఖ కార్యదర్శి అజయ్ కల్లం క్యాబినెట్ తీర్మానంతో యువత భవిష్యత్తుకు దారి చూపారని అన్నారు. కార్యక్రమంలో అనగాని శివప్రసాద్, పంతాని మురళీధరరావు, దున్న జయప్రద, గోగినేని వసూద, జీవి నాగేశ్వరరావు, వెనిగళ్ళ సుబ్రహ్మణ్యం, ధర్మతేజ పాల్గొన్నారు.

నగరం మండలం టిడిపి నాయకులు చేస్తున్న నిరసన దీక్షలకు జైభీం భారత్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు దోవా రమేష్ రాంజీ శుక్రవారం సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో జైభీం భారత్ పార్టీ బాపట్ల జిల్లా కమిటీ సభ్యులు పోతార్లంక శివ వెంకటేశ్వరావు, నెరుసు వెంకటరావు నాయుడు, మండల కన్వీనర్ కర్రా బాబురావు, మండే యాకోబు, యనమల సుబ్బారావు పాల్గొన్నారు.

అద్దంకి : చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలతో పట్టణంలోని రావమ్మ టాకీస్ (బస్టాండ్ ఎదురు) వద్ద జెపంగులూరు మండల టిడిపి నేతలు రిలే నిరాహార దీక్షలు చేశారు. మంత్రి మండలి తప్పు చేస్తే విచారణ చేసే అధికారం న్యాయస్థానాలకు తప్ప దర్యాప్తు సంస్థలకు ఉండవని రాష్ట్ర మాజీ చీఫ్ సెక్రటరీ ఎల్వి సుబ్రహ్మణ్యం పేర్కొనడాన్ని స్వాగతించారు. స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టు కేసు హైకోర్టులో విచారణలో ఉండగా దర్యాప్తు అధికారి సిఐడి చీఫ్ సంజయ్, అదనపు అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకరరెడ్డి మీడియాతో మాట్లాడటం మంచి పద్ధతి కాదన్నారు.

బాపట్ల : చంద్రబాబు అక్రమ అరెస్ట్ కు నిరసనగా టిడిపి ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్రవర్మ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నిర్వహించారు. దీక్షలో ఉన్న నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష నిర్మింప చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ముక్కామల సాంబశివరావు, ఇనగంటి గాంధీ, గుడిపల్లి సాంబశివరావు, నక్కల వీరరాఘవయ్య, చెన్నుపాటి కిషోర్, అంజిరెడ్డి, రాంబాబు, వెంకయ్య, గొట్టిముక్కల వెంకటయ్య, అజంట అమరేష్, బండారు వెంకటేశ్వర్లు, గోగు శివ, అద్దంకి మధుబాబు, నాగరాజు, జీవన్, వెంకటసుబ్బారావు పాల్గొన్నారు.

పోస్టు కార్డు ఉద్యమం

ప్రజాశక్తి - అద్దంకి

చంద్రబాబు అరెస్టుపై టిడిపి నాయకులు వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. అద్దంకి నుండి రాజమహేంద్రవరం కేంద్ర కారాగారానికి పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టారు. వృద్దులు సైతం పోస్టు కార్డులపై సంతకం పెట్టి చంద్రబాబుకు మద్దతు ప్రకటించారు.



కలవకూరు సస్యరక్షణ సభలో ఎపిడి విజయనిర్మల

సమగ్ర సస్యరక్షణతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి - అద్దంకి

సమగ్ర సస్య రక్షణ చర్యలతోనే అధిక దిగుబడులు సాధ్యమని వ్యవసాయ శాఖ ఎపిడి విజయ నిర్మల అన్నారు. ఆత్మ సౌజన్యంతో మండలంలోని కలవకూరు రైతు భరోసా వద్ద రైతులకు సస్యరక్షణపై శిక్షణ నిర్వహించారు. ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త ఓబయ్య మాట్లాడుతూ విత్తనశుద్ధి తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కేజీ వరి విత్తనాలకు 5గ్రాముల సూడామొనాస్‌తో విత్తన శుద్ది చేసుకోవాలని చెప్పారు. వరిలో అకు చుట్టు పురుగు గమనించామని అన్నారు. నివారణకు కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 250గ్రాములు ఎకరాకు పిచికారి చేయాలని సూచించారు. శాస్త్రవేత్త సురేఖ మాట్లాడుతూ భాస్వరం ఎరువులు దుక్కిలోనే వేసుకోవాలని సూచించారు. మొక్కజొన్న, శనగ పంటలో తీసుకోవాల్సిన సస్య రక్షణ చర్యలు వివరించారు. ప్రతి రైతు ఈ పంట నమోదు చేయించుకోవాలని ఏడిఏ ధనరాజు కోరారు. ఆర్‌బికెల్లో ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. పిఎం కిసాన్ ఈ కేవైసీ మండలంలో పెండింగులో ఉన్న 540మంది వెంటనే పూర్తి చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మస్తానరావు, ఏఈఓ కోటేశ్వరరావు పాల్గొన్నారు.



జగనన్న ఆరోగ్య సురక్షపై డిఎం అండ్ హెచ్ఒ సమీక్ష

ఆరోగ్య సురక్షతో సత్వర వైద్యం

ప్రజాశక్తి - బాపట్ల

పల్లె, పట్టణ ప్రజలకు అవసరమైన సత్వర వైద్య సేవలందించేందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను విస్తృతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్ విజయమ్మ వైద్యాధికారులకు సూచించారు. తన కార్యాలయంలో వైద్యాధికారుల సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. వాలంటీర్లు, వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి ఆరోగ్య సర్వే చేయాలని అన్నారు. అవసరమైన వైద్య పరీక్షలు చేసి ఆరోగ్య సమస్యలను గుర్తించాలని అన్నారు. ఇంటింటికి తిరిగి ప్రస్తుతం చేపట్టే ఆరోగ్య సర్వే ఆధారంగా భవిష్యత్తులో ప్రతి ఒక్కరికి అవసరమైన వైద్య సేవలను అందజేయాలని సూచించారు. సమావేశంలో అర్బన్ పిహెచ్‌సి వైద్యాధికారులు బి మౌనిక, ఎన్ త్రివేణి, జి శిరీష, గోపి, అనీల్ కుమార్, మనిషా, అబ్దుల్ పాల్గొన్నారు.

అనుమతి తప్పనిసరి

ప్రజాశక్తి - సంతమాగులూరు

వినాయక చవితి పండుగ సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసుకునేవాళ్లు అనుమతి తీసుకోవాలని ఎస్ఐ శివకుమార్ తెలిపారు. ఈనెల 18న జరిగే వినాయక చవితి పండుగ సందర్భంగా పందిళ్ళు, మండపాలు ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలు ప్రతిష్టించి ఉత్సవాలు నిర్వహించ దలచినవారు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్‌లో అనుమతి పొందాలని తెలిపారు. ఐదు లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులతో కమిటీగా ఏర్పడిన వివరాలు తమకు ఇవ్వాలని కోరారు. పండుగ నుండి నిమజ్జనం వరకు జరిగే పూజలు, వేడుకలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా శాంతియుతంగా పండుగ జరుపుకోవాలని కోరారు.



ఇంజనీర్స్‌డే సందర్భంగా చిన్నారుల ప్రతిభ

ఘనంగా ఇంజనీరింగ్ డే

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

స్థానిక ఆదర్శ హైస్కూలు, వంకాయలపాడు శ్రీ సాయిరామ స్కూలులో ప్రపంచ ఇంజనీరింగ్ డే వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు రకాల వేషధారణలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తోటకూర విజయభాస్కర్, ప్రిన్సిపాల్ ఉషారాణి, ఝాన్సి పాల్గొన్నారు.

ఆ రోడ్డులో ప్రయాణం ప్రమాదం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

రోడ్డు చిన్నది. దానికితోడు ఇరువైపులా పెద్ద పెద్ద గుంటలు ఏర్పడ్డాయి. ప్రయాణం ప్రమాదకరంగా మారింది. భట్టిప్రోలు నుండి రేపల్లె వెళ్లే ప్రధాన మార్గం సింగిల్ రోడ్డు. రహదారి వెంట మార్జిన్లు సరిలేక పెద్దపెద్ద గుంటలు ఏర్పడి ప్రయాణానికి ప్రాణ సంకటకంగా మారింది. ద్విచక్ర వాహనంపై వెళ్లాలంటేనే ఏ సమయంలో ఏం జరుగుతుందోనని వాహనదారులు ఆందోళన చెపుతున్నారు. రేపల్లె నుండి చీరాల, బాపట్ల, గుంటూరు, విజయవాడ తదితర ప్రాంతాలకు అను నిత్యం ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు ఈ రోడ్డులోనే



గుంటలో పడ్డ రొయ్యలు ఏరుతున్న దృశ్యం

ప్రయాణిస్తూ ఉంటాయి. ఎక్కువ మంది సులువైన ప్రయాణం కోసం ఆటోలలో తిరుగుతున్నారు. ఈ రహదారిలో కోనేటిపురం వద్ద రహదారి పూర్తిగా దెబ్బతిని గుంటలు పడి నీటి తొట్టిలా మారాయి. శుక్రవారం ఉదయం రేపల్లె నుండి భట్టిప్రోలుకు వస్తున్న ఓ రొయ్యల వ్యాపారి ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి గుంటలో తన ద్విచక్ర వాహనాన్ని దింపటంతో తిరగబడింది. దీంతో రొయ్యలు పూర్తిగా నీటిలో పడిపోయాయి. ప్రతిరోజు ప్రయాణికులు ఇక్కడ ప్రమాదానికి గురవుతున్నారు. గతంలో ఈ రోడ్డును జాతీయ రహదారిగా గుర్తించారు. రహదారి అభివృద్ధి చెందుతుందని ఆ గ్రామస్తులు భావించినప్పటికీ ఆ లక్ష్యం నెరవేరలేదు. భట్టిప్రోలు నుండి పెనుమూడి వరకు నేరుగా పంట పొలాల్లో జాతీయ రహదారి తీయడం వలన ఈ గ్రామాల మధ్య ఉన్న రహదారి నిర్లక్ష్యానికి గురైంది. కనీసం గుంటలు పూడ్చి తాత్కాలిక మరమ్మత్తులైనా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఆత్మహత్య పరిష్కారం కాదు : డాక్టర్ సందీప్

ప్రజశక్తి - చీరాల



రోటరీ సభలో డాక్టర్ సందీప్

సమస్య ఎదురైనప్పుడు ధైర్యంగా పోరాడాలని, ఆత్మ హత్య సమస్యకు పరిష్కారం కాదని మానసిక వైద్య అన్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఈపూరిపాలెం జెడ్‌పి బాలికల ఉన్నత పాఠశాలలో ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం నిర్వహించారు. డాక్టర్ పి సందీప్, డాక్టర్ ఎస్ కొండలరావు, డాక్టర్ ఐ బాబూరావు మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి 40సెంకడ్లకు ఒకరు చొప్పున ఏడాదికి 8లక్షలు మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. మన దేశంలో మహిళలు 3వ స్థానంలో వున్నారని తెలిపారు. మానసిక వత్తిడి లేకుండా ప్రశాంతంగా చదువుకోవాలని అన్నారు. సమస్యలుంటే స్నేహితులతో పంచుకుంటే వత్తిడి తగ్గుతుందని అన్నారు. కార్యక్రమంలో మామిడాల శ్రీనివాసరావు, పోలుదాసు రామకృష్ణ, డివి సురేష్, జివై ప్రసాద్ పాల్గొన్నారు.


మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేద్దాం

ప్రజాశక్తి - నిజాంపట్నం



ఎంఎంసి చైర్మన్ బసవపున్నారావు

మార్కెట్ యార్డ్ అభివృద్ధికి పాలవర్గ సభ్యులు కలిసికట్టుగా కృషి చేద్దామని ఎఎంసి చైర్మన్ బసవపున్నారావు అన్నారు. కూచినపూడి మార్కెట్ యార్డ్ నూతన పాలకవర్గ సమావేశంను శుక్రవారం నిజాం పట్నంలో నిర్వహించారు. ఎంపి మోపిదేవి వెంకట రమణారావు, వైసీపీ నాయకులు మోపిదేవి హరనాథ్ బాబు, జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య సహకారంతో రైతులకు మెరుగైన సేవలను అందిస్తామని చెప్పారు. పల్లపట్లలో నిరుపయోగం గా ఉన్న ఎస్సీ గురుకుల పాఠశాలలో నూతన గొడౌన్ నిర్మించేందుకు ప్రపోజల్‌ను ఎంపీ దృష్టికి తీసుకువెళుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు కట్టా పోలేరమ్మ, గంగుల వెంకట రత్నప్రసాద్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు పాల్గొన్నారు.



ముస్లిం ఐక్యవేదిక సభ్యులకు నియామక పత్రాల పంపిణీ

ముస్లిం ఐక్యవేదిక సభ్యుల నియామకం

ప్రజాశక్తి - కర్లపాలెం

ముస్లింల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ ముస్లిం ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మౌలాబేగ్ అన్నారు. ముస్లిం ఐక్య వేదిక మండల ఉపాధ్యక్షులుగా సయ్యద్ రఫీ, మండల మహిళా అధ్యక్షురాలుగా ముంతాజ్ బేగంలకు నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు జకీర్ హుస్సేన్ (తాజ్), జిల్లా గౌరవ అధ్యక్షులు జిలాని, మండల అధ్యక్షులు బాజిబాబు, మోహిద్దీన్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపిపి అరుణ

జగనన్న సురక్షతో మెరుగైన వైద్యం

ఎంపిపి వాకా అరుణ

ప్రజాశక్తి మద్దిపాడు

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలని ఎంపిపి వాకా అరుణ కోటిరెడ్డి తెలిపారు. మద్దిపాడులో జగనన్న ఆరోగ్య సురక్షపై అవగామన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ 15 రోజులపాటు అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. రోగులను గుర్తించి వారికి టోకెన్ ఇస్తారని తెలిపారు. అనంతరం ప్రతి గ్రామంలో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తారని తెలిపారు. టోకెన్లు వారికి హెల్త్ కార్యంపులో పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. వాలంటీర్లు ఎఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్ సిబ్బంది సర్వేలో తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీనివాస రావు, వైసిపి మండల కన్వీనర్ మండవ అప్పారావు, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు బెజవాడ రాము,రవి, మోరబోయిన సంజీవరావు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు నారా సుబ్బారెడ్డి, మద్దిపాడు సర్పంచి మద్దిరాల వెంకటేశ్వర్లు, డాక్టర్ శిరీష తదితరులు పాల్గొన్నారు. **పుల్లలచెరువు :** పుల్లలచెరువు లోని 1, 2 సచివాలయాల పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే అవగాహన సదస్సు ఎంపిడిఒ మరియదాసు ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఇంటింటికీ వైద్య సేవలు అందిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి శరత్ బాబు, సచివాలయాల పంచాయతీ కార్యదర్శులు, ఎంఎల్ఒ వాసు సచివాలయ సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సిహెచ్ఒ, వాలంటీర్లు , వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన సేవలు

జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి-మార్కాపురం

ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా జిల్లా స్థాయి ప్రభుత్వ యంత్రాంగం క్షేత్ర స్థాయికి వెళ్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు చెప్పారు. అందులో భాగంగా మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. స్థానిక సౌజన్య ఫంక్షన్ హాలులో మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. వివిధ సమ్యలపై ప్రజలు154 అర్జీలు అందజేశారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ గతంలో నియోజకవర్గ స్థాయిలో స్పందన కార్యక్రమం నిర్వహించామన్నారు. దీన్ని మరింతగా క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లేలా ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి మండలంలోనూ స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేస్తూ జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. స్థానిక సమస్యలను స్థానికంగానే పరిష్కరించేలా అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు తెలిపారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపలేని పక్షంలో అందుకు కారణాలను కూడా అర్జీదారులకు వివరిం చాలని తెలిపారు.

ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజల వద్దకే వెళ్లి వారికి అవసరమైన సర్టిఫికెట్లు, సంక్షేమ పథకాల ప్రయోజనాలన్నీ అందించినట్లుగానే జగనన్నకు చెబుదాం


అర్జీదారులతో మాట్లాడుతున్న జేసీ

కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజలకు క్షేత్ర స్థాయిలోనే ప్రభుత్వ సేవలను అందించేలా దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విన్నూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రవ ంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నారదముని, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్పందన కార్యక్రమంలో 54 అర్జీలు రాగా అందులో రెవెన్యూ శాఖకు సంబంధించిన భూ సమస్యలే అధికంగా ఉన్నాయి. మరికొన్ని పింఛన్లు మంజూరు చేయాలని, పలుమార్లు అర్జీలు దాఖలు చేసినా మంజూరు కావడం లేదని అర్జీ అందజేశారు.

మార్కాపురం పట్టణానికి చెందిన పుప్పాల నాగయ్య 34వ వార్డులో నివాసం ఉంటున్నారు. రెండేళ్ల క్రితం పక్షవాతం వచ్చింది. ఇతరుల సాయం లేనిదే బయటకు రాలేని స్థితిలో ఉన్నాడు. ఆయన సొంత ఇల్లు కూడా లేదు. అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నాడు. ఇద్దరు కుమారులు వివాహం చేసుకుని ఎవరి బతుకు వారిదే అన్నట్లుగా ఉన్నారు. తన భార్య విజయ లీలావతి తీసుకువచ్చే కూలీ ఆదాయంపై జీవనం సాగిస్తున్నాడు. సదరం సర్టిఫికెట్ కూడా 70 శాతం అంగ వైకల్యంతో పొందాడు. పలుమార్లు పింఛను కోసం దరఖాస్తు చేసినా రాలేదని స్పందనలో అర్జీ అందజేశాడు.

మండలంలోని రాజుపాలెం గ్రామానికి చెందిన బొగ్గు శంకుంతల రెవెన్యూ అధికారుల తప్పులతో తమకు ఆస్తి దక్కకుండా పోయిందని వాపోయింది. ఆ గ్రామంలో బొగ్గు చిన్న నాగిరెడ్డి, బొగ్గు నాగలింగారెడ్డిలు అన్నదమ్ములన్నారు. తన భర్త నాగలింగారెడ్డి చనిపోయినట్లు తెలిపారు. పెద్దల నుంచి సంక్రమించిన ఆస్తి ఇద్దరికీ రావాల్సి ఉండగా చిన్న నాగిరెడ్డి ఒక్కరికే రెవెన్యూ అధికారులు ఆన్‌లైన్‌లో, రికార్డుల్లో హక్కులు కల్పించినట్లు తెలిపారు. తమ భర్త నాగలింగారెడ్డి తరపున ఆస్తి రాకపోవడంతో తనతో పాటు పిల్లలు ఇబ్బందులు పడుతున్నామన్నారు. తమకు న్యాయం చేయాలని స్పందనలో వేడుకుంది.

మార్కాపురంలోని హరిజనులు నాగలవరం రోడ్డులో గల మాలల శ్మశాన వాటికను ఇతరులు ఆక్రమించారని 5వ వార్డు కౌన్సిలర్ ముంగమూరి శ్రీనివాసులు ఈధ్వర్యంలో అర్జీ అందజేశారు.

నీళ్ల బిల్లుల కోసం రోడ్డెక్కిన ట్యాంకర్ల యజమానులు

మార్కాపురం మండలంలోని పలు గ్రామాల్లో వైసిపి ప్రభుత్వంలో ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా చేసినా నేటికీ బిల్లులు రాలేదు. దీంతో ట్యాంకర్ల యజమానులు బిల్లులు ఇవ్వాలని కోరుతూ స్పందన నిర్వహిస్తున్న సౌజన్య పంక్షన్ హాలు ఎదుట రోడ్డెక్కారు. బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్కాపురం రూరల్ ఎస్ఐ వెంకటేశ్వరనాయక్ అక్కడకు చేరుకుని ఆందోళన కారులతో మాట్లాడారు. అనంతరం వారు ఆందోళన విరమించారు. అనంతరం స్పందనలో అర్జీలు అందజేశారు

కలగానే.. డబుల్ రోడ్డు నిర్మాణం

- దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న ప్రజలు
- మరమ్మతులతో మమ అనిపిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-పుల్లలచెరువు

పుల్లలచెరువు నుంచి యర్రగొండపాలెంకు రెండు వరసల రహదారి నిర్మాణం కలగానే మిగిలింది. ఏళ్లుగా ఆ రహదారి మరమ్మతులకు నోచలేదు. దీంతో ఈ రహదారిలో ప్రయాణం అంటేనే ప్రజలు హడలిపోతున్నారు. గత 13 ఏళ్లుగా ఈ రహదారి కనీసం శాశ్వత మరమ్మతులకు కూడా నోచుకోలేదు. ఏడాదికి ఒక్కసారి కొద్దిదూరం రోడ్డుకు మరమ్మతులు చేసి అధికారులు మమ అనిపిస్తున్నారు. పదేళ్లగా నూతన రోడ్డు నిర్మాణం చేస్తామని ప్రభుత్వాలు ఇస్తున్న హామీలు నీటి మూటలుగా మారుతున్నాయి. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం ఏకంగా రెండు వరసల రహదారి నిర్మిస్తామని చెప్పి మూడేళ్లయ్యింది. క్షేత్రస్థాయిలో మాత్రం ఎక్కడ అభివద్ధి కనిపించడం లేదు. రెండు వరసల రహదారి సంగతేమో కానీ, కనీసం సింగిల్ రోడ్డు కూడా నిర్మించకుండా 40 రోజుల క్రితం రూ.10 లక్షలతో సూమారు 0.7 కి.మీ రోడ్డును బీటీతో మరమ్మతులు చేశారు.

యర్రగొండపాలెం నుంచి పుల్లలచెరువుకు ప్రధాన రహదారిని నిర్మించకుండా మర మ్మతుల పేరుతో నిధులను దుర్వినియోగం


దెబ్బతిన్న ముటుకుల రహదారి

చేస్తున్నారని ప్రజలు ఆరోపించారు. చాపల మడుగు-పుల్లలచెరువు రహదారి మధ్యలో ప్రయాణించాలంటే ప్రజలు నరకయాతన పడుతున్నారు. చాపలమడుగు నుంచి పుల్లలచెరువు వరకూ సుమారు 9 కిలోమీటర్లు రోడ్లు గుంతల మయంగా మారింది. తారు లేచి పోయింది. పంచాయతీరాజ్ పరిధిలోని ఈ రోడ్డు గత 10 సంవత్సరాలకు పైగా మరమ్మతులకు నోచలేదు. 2017లో ఈ రహదారికి ఆర్అండ్‌బి పరిధిలోకి మారింది. ఈ రోడ్డులో యర్రగొండపాలెంకు వెళ్లే ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పుల్లలచెరువు మండలంలోని కొమరోలు నుంచి కుందంపల్లి, రంగన్నపాలెం వరకు ఉన్న పంచాయతీరాజ్ రోడ్డు ఐదు కిలోమీటర్లు, గుంతలు, చిల్లకంపుతో అల్లుకపోయాయి. దీంతో కందపల్లి-కొమరోలు గ్రామ ప్రజలు నిత్యం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ముటుకుల-మానేపల్లి వరకు ఉన్న రోడ్డుపై తారు పూర్తిగా లేచిపోయింది. పుల్లలచెరువు పంచాయతీలోని చెన్నపాలెం గిరిజన గూడెంకు రోడ్డు సౌకర్యం లేదు. దీంతో గిరిజనులు ప్రతి రోజు నిత్యవసర సరుకులు, పింఛన్లు, వైద్య సేవలకు ఎనిమిది కిలోమీటర్లు నడిచి వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది.

డబుల్ రోడ్డు నిర్మించాలి

బొజ్జా వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి



పుల్లలచెరువు నుంచి యర్రగొండపాలెం మార్గంలో నిత్యం ఐదు వేల మంది వివిధ వాహనాల ద్వారా ప్రయాణిస్తుంటారు. రహదారి మరమ్మతులు చేపట్టక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. ఇప్పటికైనా స్పం దించిన రెండు వరుసల రోడ్డు నిర్మించాలి. అన్ని గ్రామాలకు వెళ్లే రహదారులకు మరమ్మతులు చేపట్టాలి.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

జిల్లా రెవెన్యూ అధికారి శ్రీలత

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దష్టి సారించినట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఆర్. శ్రీలత తెలిపారు. కలెక్టరేట్‌లోని స్పందన హాలులో ఎంప్లాయిస్ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఒ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన ఉత్తర్వుల మేరకు ప్రతి నెలా 3వ శుక్రవారం ఎంప్లాయిస్ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగుల సర్వీసు అంశాలలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. పనిచేస్తున్న ప్రదేశంలో వారికి అవసరమైన మౌలిక సదుపాయాలను


అర్జీలు స్వీకరిస్తున్న డిఆర్ఒ ఆర్.శ్రీలత

కల్పిస్తామని తెలిపారు. ఉద్యోగులు ఇచ్చిన అర్జీలను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను డిఆర్ఒ ఆదేశించారు. ఉద్యోగులు ఉత్తమ సేవలు అందించేలా నిబంధనల మేరకు వారికి కావాల్సిన ప్రతి అవసరాన్ని తీరుస్తామని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి చిరంజీవి పాల్గొన్నారు.

సంపద కేంద్రంలో తనిఖీ

మార్కాపురం రూరల్ : చెత్త నుంచి సంపదను తయారుచేసే కేంద్రాలపై గ్రామ పంచాయతీ సర్పంచులు కార్యదర్శులు దష్టి సారించాలని జిల్లా పరిషత్ సిఇఒ, ఇన్‌ఛార్జి డిపిఒ జాలి రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని రాయవరం గ్రామంలో నున్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాలిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని చెత్త చెదారం సంపద తయారీ కేంద్రానికి తరలించి ఎరువుగా మార్చడం ద్వారా పంచాయతీలకు అదనపు ఆదాయం సమకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాయవరం గ్రామసర్పంచి కేసరపు భాగ్యమ్మ,


ఎరువును పరిశీలిస్తున్న జడ్‌పి సిఇఒ జాలిరెడ్డి

డిఎల్‌డిఒ సాయికుమార్, డిఎల్‌పిఒ జి.నాగేశ్వరరావు, ఎంపిడిఒ నరసింహులు, మండల విస్తరణాధికారి రామ్మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు సుధాకర్ రెడ్డి, అమర్నాథరెడ్డి, క్లాప్ మిత్రలు పాల్గొన్నారు.